మీ ఆత్మీయులలో...స్నేహితులలో... సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా అందించండి!
విజయభాను
9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, ఆదివారం 01-11-2020 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 46 పేజీలు : 8 వెల : 1 రూపాయి

సైనికుల త్యాగాలపై రాజకీయాలు చేయొద్దు

- ఆనాడు పుల్వామాపై రాజకీయం చేశారే..
- పాక్ అంగీకారంతో వారి నిజస్వరూపం బయటపడింది
- ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డ మోదీ



కేవడియా: భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లాభాయ్ పటేల్ 145 జయంతి (ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని మోదీ గుజరాత్‌లోని నర్మదా నది తీరంలోని కేవాడియా వద్ద ఐక్యతకు చిహ్నంగా నిర్మించిన సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్‌లో పాల్గొని జాతిని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.

ఉగ్రవాదంపై భారత్ నిరంతర పోరు సాగిస్తుందని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం, హింసతో ఏ ఒక్కరూ ప్రయోజనం పొందలేరని పరోక్షంగా పాక్‌కు చురకలంటించారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికుల త్యాగాలను దేశం ఎప్పటికీ మరువదని పేర్కొన్నారు. పుల్వామా దాడి సమయంలో కొందరు సైనికుల పక్షాన నిలవకపోవడం బాధించిందని, దేశ ప్రయోజనాల కోసం ఇలాంటి రాజకీయాలు మరోసారి చేయవద్దని ఆయన అభ్యర్థించారు.

ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతిని పునరుద్ధరించి, అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పర్యాటక రంగంలో అనేక కొత్త ఆవిష్కరణలు వస్తున్నాయని, దేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకానికి కొత్త రూపు తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

గతేడాది జమ్మూకశ్మీర్‌లోని పుల్వామాలో సీఆర్పీఎఫ్ జవాన్లపై జరిగిన ఉగ్రదాడి సమయంలో ప్రతిపక్ష పార్టీలు దారుణంగా వ్యవహరించాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యావత్ భారతావని తమ బిడ్డల్ని కోల్పోయామన్న వేదనలో ఉంటే.. కొందరు మాత్రం ఎలాంటి బాధ లేకుండా తమ స్వార్థ ప్రయోజనాలను చూసుకున్నారని ప్రతిపక్షాలనుద్దేశిస్తూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇప్పుడు పుల్వామా దాడి చేసింది తామేనంటూ పాకిస్థాన్ అంగీకరించడంతో అలాంటి వారి నిజస్వరూపం బయటపడిందని దుయ్యబట్టారు. అలాంటి రాజకీయాలు వద్దు.. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని గుజరాత్‌లోని కేవడియాలో గల ఐక్యతా విగ్రహం వద్ద నివాళులర్పించిన మోదీ.. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించారు. 'తమ బిడ్డల్ని కోల్పోయామని భారతవని గుండెపగిలే వేదన అనుభవిస్తుంటే.. కొందరు కనీసం బాధపడలేదు. జవాన్ల గురించి బాధపడటం మాని.. కొందరు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఘటనను రాజకీయం చేశారు. సైనికుల త్యాగాలను ప్రశ్నించారు. జవాన్ల మరణంతో గాయపడిన నా మనసు.. ఆ ఆరోపణలను మౌనంగా భరించింది. ఎందుకంటే రాజకీయ లబ్ధి కోసమే వారు ఇదంతా చేస్తున్నారని నాకు తెలుసు. అయితే ఇప్పుడు నిజం బయటపడింది. పుల్వామా దాడిలో తమకు ప్రమేయం ఉందంటూ పొరుగుదేశం పాకిస్థాన్ తమ పార్లమెంట్‌లోనే అంగీకరించింది. దీంతో ఆ ఘటనపై

తరువాయి 2లో..

పోలవరంపై ప్రధానికి సీఎం జగన్ లేఖ

అమరావతి : పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాశారు. సీడబ్ల్యూసీ సిఫార్సు చేసిన సవరణలను ఆమోదించాలని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పోలవరం ప్రాజెక్ట్ జీవ నాడి అని , ప్రాజెక్ట్ పనులతో పాటు నిర్వాసితుల సమస్యలపై కేంద్రం దృష్టి పెట్టాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అని అన్నారు. 2017-18 అంచనాల ప్రకారం పోలవరం వ్యయం రూ.55,656.87 కోట్లు ఉందని, నిధుల విడుదలలో జాప్యం, పనుల ఆలస్యంతో అంచనా వ్యయం పెరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్రమే నిర్మించాలని ఏప్రిల్ 29, 2014 నాటి కేబినెట్ నిర్ణయం ప్రకారం ప్రాజెక్ట్ ఖర్చు పెరిగితే కేంద్రమే భరించాలన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిఖర్చు కేంద్రమే భరిస్తుందని మే 8, 2017న కేంద్ర జలవనరుల శాఖ లేఖలో తెలిపింది. ప్రాజెక్ట్ నిర్మాణం ఆలస్యమయ్యే కొద్దీ అంచనాలు పెరిగిపోయాయి. డిజైన్‌లో మార్పులు, కొత్త చట్టం ప్రకారం పునరావాసం, భూ సేకరణ, ప్రభుత్వ భూముల్లో సాగు చేసుకుంటున్న నిరు పేదలకు పరిహారం... వీటన్నింటి వల్ల ప్రాజెక్ట్ అంచనా వ్యయాలు పెరిగిపోయాయి. ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటివరకూ రూ.12,520 కోట్లు ఖర్చు పెట్టింది. కేంద్రం రూ.8,507కోట్లు చెల్లించింది, ఇంకా రూ.4,013 కోట్లు చెల్లించాల్సి ఉంది.

అక్టోబర్ 12, 2020న కేంద్ర ఆర్థిక శాఖ కొత్త మెలిక పెట్టింది. చెల్లించాల్సిన బకాయిల్లోంచి రూ.2,234 కోట్లు ఇస్తామంటూనే.. సాగునీటి కాంపోనెంట్‌ను తొలగించాలని లేఖ రాసింది. ఇది విభజన చట్టంలో అంగీకరించిన దానికి పూర్తి విరుద్ధం. ఇప్పటికే రూ.17,656 కోట్ల ప్రజాధనం ప్రాజెక్టు కోసం వెచ్చించాం. ఈ సమయంలో కొత్త షరతులు తెస్తే ప్రాజెక్టు నిర్మాణం నిలిచిపోతుంది. భూసేకరణ, పునరావాసానికే భారీగా ఖర్చు కానుంది. ఇప్పుడు నిధుల జాప్యం చేస్తే అంచనా వ్యయం పెరుగుతుంది. 2013-14 ప్రకారం కేవలం రూ.20,398 కోట్లు ఇస్తామంటున్నారు. కానీ పునరావాసం, భూసేకరణకే రూ.28,191 కోట్లు అవుతుంది. ఈ లెక్కన పోలవరం ప్రాజెక్టు ఎలా పూర్తవుతుంది. ప్రధానిగా

తరువాయి 2లో..

పటేల్‌కు నివాళులు అర్పించిన ఏపీ గవర్నర్

విజయవాడ : ఏపీ రాజ్ భవన్ లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 145 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాలవేసి గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ నివాళులు అర్పించారు.

సువిశాల భారతావనికోసం వల్లభాయ్ పటేల్ చేసిన కృషి ఎనలేనిదని గవర్నర్ కొనియాడారు. మహనీయుని సేవలు ఎప్పటికీ గుర్తుండి పోతాయన్నారు .

పర్యావరణ పరిరక్షణకు 'ప్రగతి భారత్' కృషి

వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం : ప్రగతి భారత్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్రమంతటా పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టనున్నట్టు రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ప్రగతి భారత్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విజయసాయి రెడ్డితో పాటు మంత్రి అవంతి శ్రీనివాసరావు, పలువురు పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఏడాది క్రితం విశాఖ కేంద్రంగా సేవా కార్యక్రమాలు ప్రారంభించిన ప్రగతి భారత్ ట్రస్ట్ దశల వారీగా తన సేవలను రాష్ట్రమంతటా విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

ముఖ్యంగా విశాఖ, భీమిలి బీచ్ అందంగా తయారు చేయడానికి 30 వేల కొబ్బరి మొక్కలు నాటడానికి ప్రణాళికలు రూపొందించినట్లు విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. విశాఖ కేంద్రంగా ప్రగతి భారత్ ట్రస్ట్ చేపట్టిన సేవా కార్యక్రమాలను ప్రజాప్రతినిధులు అధికారులు కొనియాడారు. కరోనా సమయంలో పేద ప్రజలకు ట్రస్ట్ అన్ని రకాలుగా సహాయపడిందని మంత్రి అవంతి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సి.యం.ఆర్. అధినేత మావురి వెంకటరమణ, యస్.ఆర్. అధినేత గోపినాథ్‌రెడ్డి, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

పోలవరం కట్టాల్సిన బాధ్యత

కేంద్రానిదే

- జల వనరుల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్

విజయవాడ: పోలవరం ప్రాజెక్ట్ కట్టాల్సిన పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సాగునీరు, జల వనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. పునరావాసం బాధ్యత కూడా కేంద్రానిదేనని ఆయన పేర్కొన్నారు. మంత్రి అనిల్ కుమార్ శనివారం విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడారు. 'పోలవరంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లేఖ రాశారు. నిధుల విడుదల విషయంలో జోక్యం చేసుకోవాలని ఆ లేఖలో కోరారు. రాష్ట్ర విభజన చట్టంలో పోలవరాన్ని కేంద్రమే నిర్మిస్తుందని ఉంది.

ఇరిగేషన్, భూ సేకరణ, పునరావాసానికి కేంద్రం నిధులు ఇవ్వాలి. ఆలస్యం అయ్యేకొద్దీ ప్రాజెక్ట్ వ్యయం పెరుగుతోంది. పోలవరంపై కొన్ని మీడియా సంస్థలు,

తరువాయి 2లో..

కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్లు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, పి.అరుణ్ బాబు, డి. గోవిందరావు, జిల్లా రెవిన్యూ అధికారి ఎ.ప్రసాద్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కె.రాజేశ్వరి, కలెక్టరేట్ పరిపాలనాధికారి రామ్మోహన్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి కె. శ్రీదేవి, అధికారులు, బి.సి. కార్పొరేషన్ అధికారులు, కలెక్టరేట్ అన్ని విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇక చైనా నౌకాదళంపై భారత్ దృష్టి

న్యూఢిల్లీ : లఢక్ సరిహద్దు నుంచి చైనా నౌకాదళం వైపు భారత్ దృష్టి మళ్లింది. తూర్పు లఢక్ సరిహద్దు ప్రాంతంలో శీతాకాలం ఆరంభం సందర్భంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు సున్నా దిగువకు చేరుతున్నాయి. దీంతో సరిహద్దులోని చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ(పీఎల్‌ఓ)కు ఇక్కడి శీతాకాల వాతావరణాన్ని తట్టుకునే సామర్థ్యం చాలా తక్కువ. దీంతో సరిహద్దులో సైనిక కార్యకలాపాలను పెద్దగా ముందుకు సాగించలేదు. ఈ నేపథ్యంలో భారత బలగాల దృష్టి చైనా నౌకాదళంపై మళ్లింది. నాలుగు దేశాల క్వాడ్‌గా ఏర్పడిన భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా సంయుక్తంగా నవంబర్ 3 నుంచి బంగాళాఖాతం, అరేబియా

తరువాయి 2లో..

అయ్యో!.. ఇందిరమ్మ

మధురవాడ : గరీబీ హటావో అనే నినాదంతో యావత్ భారత దేశమును తన వైపుకు తిప్పుకొన్న గొప్ప నేత, తొలి మహిళా ప్రధానిగా, ఐరన్ లేడీగా పేరుగాంచినా ఇందిరమ్మకు ఆనాడు ప్రజలు నీరాజనాలు పట్టారు కానీ ఈనాడు ఆమె వర్ధంతి సందర్భంగా ఒక్క నేతకూడా ఆమెను స్మరించుకోలేదు, మహా విశాఖ జోన్ 1 పరిధిలో ఇందిరా గాంధీకి నివాళులు అర్పించే నేతే కరువయ్యాడు. పార్టీలు మారగానే దేశనాయకులను సైతం స్థానిక నేతలు పట్టించుకోకపోవడం గమనార్హం. కుల, మతాలకు అతీతంగా నవీన భావాలను కలిగిన ఆమె ఎందరికో ఆదర్శం, ఇందిరా గాంధీ 1966 జనవరి 24న మొదటిసారిగా ప్రధానమంత్రి బాధ్యతలను స్వీకరించి 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసింది, దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించింది. నేటివరకు కూడా మరో మహిళ ఆ స్థానాన్నిచేపట్టలేదు.అలాంటి వీర మహిళలకు ఈరోజు ఈ విధంగా జరగడం సరైనది కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు, ఇప్పటికైనా పార్టీలను పక్కనపెట్టి దేశ నేతలను గౌరవించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

విశాఖలో యాసిడ్ దాడి కలకలం

అనుమానంతో భర్త ఘాతుకం

విశాఖ క్రైమ్ : భార్యపై అనుమానంతో భర్త ఘాతుకానికి పాల్పడ్డాడు. ఆమె ముఖంపై యాసిడ్ దాడి చేశాడు.కూతురికి కూడా గాయాలయ్యాయి. ఈ ఘటన విశాఖలో కలకలం రేపింది.. భార్యపై అనుమానంతో కసాయి భర్త ఘాతుకానికి పాల్పడ్డాడు. భార్యపై యాసిడ్ పోశాడు. తల్లిని కాపాడేందుకు యత్నించిన కూతురు కూడా గాయాలపాలైంది. ఈ ఘటన నగరంలోని శివాజీపాలెంలో జరిగింది. పెయింటింగ్ పనులు చేసే ఈశ్వరరావు, తన భార్య దేవి, కూతురు గాయత్రితో కలసి నివాసముంటున్నాడు. కొద్దికాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న భర్త తరచూ ఆమెతో గొడవపడేవాడు. మద్యానికి బానిసైన ఈశ్వరరావు మద్యం తాగేందుకు రూ.500 కావాలని భార్యని అడిగినట్లు తెలుస్తోంది. డబ్బులు ఇచ్చేందుకు ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. అప్పటికే భార్యపై అనుమానం ఉన్న ఈశ్వరరావు ఆగ్రహంతో ఊగిపోయాడు. బాత్రూమ్ శుభ్రం చేసే యాసిడ్ తెచ్చి భార్యపై పోసేశాడు. అది చూసిన కూతురు గాయత్రి తల్లిని రక్షించేందుకు ప్రయత్నించింది. ఆమెకు కూడా స్వల్పగాయాలయ్యాయి. బాత్రూమ్ యాసిడ్ కావడంతో పెనుప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. బాధితులను విశాఖ కేజీహెచ్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి

సైనికుల త్యాగాలపై రాజకీయాలు చేయొద్దు

రాజకీయాలు చేసిన వారి నిజస్వరూపం బయటపడింది. అలాంటి వారిని నేను కోరేది ఒక్కటే.. దేశ భద్రతను దృష్టిలో పెట్టుకుని అలాంటి రాజకీయాలు చేయకండి' అని మోదీ దుయ్యబట్టారు. ఈ రోజు ప్రపంచమంతా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతోందని మోదీ అన్నారు. హింసతో ఎవరూ ప్రయోజనం పొందరని, ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు.

కరోనా నుంచి బయటపడుతున్నాం..

'కొవిడ్ మహమ్మారి బారిన పడతామని గతేడాది ఎవరూ ఊహించలేదు. కానీ ఆ పరిస్థితి ఎదురైంది. అలాంటి సమయంలో దేశమంతా ఏకతాటిపైకి వచ్చింది. వైరస్‌కు ఎదురొడ్డి ధైర్యంగా పోరాడుతోంది. ఇప్పడిప్పుడే ఆ మహమ్మారి నుంచి బయటపడగలుగుతున్నాం' అని మోదీ చెప్పుకొచ్చారు. ఐక్య భారతానికి ఈ రోజు దేశం కొత్త కొలమానాలను సృష్టిస్తోందని మోదీ అన్నారు. అభివృద్ధిలో కశ్మీర్ కొత్త పథంలో పయనించడం, ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి పునరుద్ధరణ.. ఇందుకు నిదర్శనమన్నారు.

పోలవరంపై ప్రధానికి సీఎం జగన్ లేఖ

మీరు తక్షణం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయ్యేలా చూడండి. పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన నిధులు మంజూరు చేసేలా ఆర్థిక శాఖ, జలశక్తి మంత్రిత్వ శాఖను ఆదేశించండి. 2021 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్ట్‌ను జాతికి అంకితం చేయండి' అని విజ్ఞప్తి చేశారు.

2005-06లో పోలవరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.10,151 కోట్లు
2010-11లో పోలవరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.16,010 కోట్లు
2013-14లో పోలవరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.28,919 కోట్లు
2017-18లో పోలవరం ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.55,656 కోట్లు

ఇక చైనా నౌకాదళంపై భారత్ దృష్టి

సముద్రంలో రెండు విడతలుగా మలబార్ నౌకా విన్యాసాలు నిర్వహించనున్నాయి. ఈ నేపథ్యంలో ఈస్ట్రన్ నేవల్ కమాండ్, అండమాన్ అండ్ నికోబార్, లక్షద్వీప్ దీవులకు భారత్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నది. హిందూ మహాసముద్రం పరిధిలో చైనా నేవీ నుంచి ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు పూర్తిగా సన్నద్ధమైంది. పశ్చిమ నేవల్ కమాండ్‌తో పాటు కర్ణాటకలోని కార్వార్ నేవల్ బేస్ భద్రతపైనా ప్రాధాన దృష్టి సారించింది. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్థాన్ నౌకా దళాల నుంచి ఏకకాలంలో ముప్పు ఎదురుకావచ్చన్న నిఘా వర్గాల సమాచారం మేరకు ఇరువైపులా అప్రమత్తమైంది.

ఈ నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా మరో ఉభయచర బ్రిగేడ్‌ను తూర్పు, పశ్చిమ సముద్ర తీరాల్లో మోహరించాలని జాతీయ భద్రతా ప్రణాళికాదారులు యోచిస్తున్నారు. ప్రస్తుతానికి భారత్‌లో ఒక ప్రత్యేకమైన ఉభయచర బ్రిగేడ్ ఉంది. తిరువనంతపురం, అండమాన్, నికోబార్ ఐలాండ్స్‌లోని పోర్ట్ బ్లెయిర్ కమాండ్ మధ్య దీనిని విస్తరించాలని నిర్ణయించారు. ఐఎన్ఎస్ జలాశ్వా వంటి ల్యాండింగ్ షిప్ ట్యాంక్ (ఎల్ఎస్‌టి) నౌకల ద్వారా సముద్రం నుంచి ఎదురుదాడి చేయడంలో ఉభయచర బ్రిగేడ్ ప్రత్యేకత సంతరించుకున్నది. దీంతో తిరువనంతపురంలో ఒక పూర్తి బ్రిగేడ్‌ను, విశాఖపట్నం లేదా అండమాన్ దీవులలో మరో బ్రిగేడ్‌ను మోహరించాలని జాతీయ భద్రతా అధికారులు యోచిస్తున్నారు.

పోలవరం కట్టాల్సిన బాధ్యత కేంద్రానిదే

పత్రికలు ఏదేదో రాస్తున్నాయి. చంద్రబాబు నాయుడు హయాంలో పోలవరానికి జరిగిన అన్యాయంపై ఆ పత్రికలు మాట్లాడలేదు. పోలవరం ప్రాజెక్ట్‌ను 2014లో కేంద్ర ప్రాజెక్ట్‌గా చేపట్టారు. ఆ తర్వాత మూడేళ్లు 2016 సెప్టెంబర్ వరకూ చంద్రబాబు ప్రభుత్వం పోలవరాన్ని పట్టించుకోలేదు. ఆరు సమావేశాల్లో రివైజ్డ్ ఎస్టిమేట్స్ అడిగినా చంద్రబాబు సర్కార్ ఇవ్వలేదు. 2015 మార్చి నుంచి తాత్సారం చేశారు. 2016 లో ప్యాకేజి ఒప్పందం చేసుకున్నారు. అందులో 100 శాతం ఇరిగేషన్ కాంపోనెంట్ కి నిదులు ఇస్తాం అని కేంద్రం చెప్పింది.

2017 మార్చ్ 15 న కేంద్ర కేబినెట్ లో తీర్మానం చేశారు. 2014 తర్వాత పెరిగే అంచనాలను కూడా చెల్లించమని చెప్పారు. భూ సేకరణ వ్యయం కూడా 2010 వరకు సేకరించిన వాటికే ఇస్తామన్నారు. అలాంటి కేబినెట్ తీర్మానాన్ని అప్పటి టీడీపీ కేంద్రమంత్రులు.. అశోక్‌గజపతిరాజు, సుజనాచౌదరి ఆమోదించిన మాట వాస్తవం కాదా చంద్రబాబు ఆరోజు వీటిని ఎందుకు ఆమోదించారు?. ఆ కేబినెట్ తీర్మానాన్ని అసెంబ్లీలో పొగుడుతూ తీర్మానం చేశారు. తిరిగి ఇప్పుడు మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తారా? చంద్రబాబు చేసిన పెద్దతప్పు వల్లే ఈ రోజు సమస్య తలెత్తింది.ఇప్పుడు దాన్ని సవరించడానికి సీఎం జగన్ ప్రధానికి లేఖ రాశారు.ప్రాజెక్ట్, పునరావాసం రెండింటికి కేంద్రమే నిధులివ్వాలి. 2021 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం' అని ఆయన తెలిపారు.

భగవతి శ్రీరామమూర్తి ఉద్యోగ విరమణ

- రైల్వేలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే మాధవధార గ్రామానికి పలు సేవలు

మాధవధార : రైల్వేలో జనరల్ అసిస్టెంట్ గాఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న భగవతి శ్రీరామ్మూర్తి ఉద్యోగ విరమణ చేశారు. మాధవదారలో భగవతి లక్ష్మయ్య, భగవతి నారాయణమ్మ లకు 1960 ఏడాదిలో జన్మించారు. మాధవధార పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేశారు. 1986 ఏడాదిలో రైల్వేలో ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే మాధవ దారిలో గల శ్రీ మాధవయువజన సమాజం అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. శ్రీ మాధవ యువజన సమాజం అధ్యక్షులుగా వ్యవహరించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాధవధార గ్రామ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ కు0చమా0బ అమ్మవారు విగ్రహ నిర్మాణంతో పాటు సాలిగ్రామ నిర్మాణాన్ని చేపట్టారు. అదేవిధంగా మాధవధార కోదండ రామాలయం ఆలయం ఆవరణలో ఉన్న అమ్మవారు శతకం పట్టు వద్ద షెడ్డు నిర్మాణంతోపాటు మాధవధార స్మశానవాటికలో మహా శివుని విగ్రహం, కాటికాపరి విగ్రహాల ను నిర్మించి స్మశాన అభివృద్ధికి విశేష కృషి చేశారు. అదేవిధంగా శ్రీ మాధవ యువజన సమాజం ఉపాధ్యక్షులు గాను, దేవాదాయ శాఖ చైర్మన్ గానూ, కార్యవర్గ సభ్యునిగా ను పని చేశారు. ఈ అభివృద్ధి అంతా మాధవధార గ్రామ ప్రజల సహాయ సహకారాలతో చేయగలిగానని తెలిపారు. అదేవిధంగా శ్రామిక కాంగ్రెస్ లో కమిటీ సభ్యులు గాను ఉపాధ్యక్షుడు గాను, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాను, జనరల్ కమిటీ సభ్యులు గాను వివిధ హోదాలలో పనిచేశారు. అర్బన్ బ్యాంక్ కోపరేటివ్ సొసైటీ డిలికేట్ సభ్యులుగా పనిచేశారు. ప్రస్తుతం శ్రామిక కాంగ్రెస్లో వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కుమారుడు భగవతి లక్ష్మణరావు నూజివీడు ట్రిపుల్ ఐటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కుమార్తె సనపల పుష్పలత, కోడలు భగవతి పావని త్రిబుల్ ఐటీ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అల్లుడు సనపల సీతా రామ కృష్ణ రైల్వేలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా భగవతి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

- శ్రీరామ్మూర్తి దంపతులకు ఘన సన్మానం

ఈస్ట్ కోస్ట్ రైల్వే లో జనరల్ అసిస్టెంట్ గా ఉద్యోగ విరమణ చేసిన భగవతి శ్రీరామ్మూర్తి దంపతులను డి ఆర్ ఎం ఆఫీస్ డివిజనల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు శనివారం డిఆర్ఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రదీప్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించి నీతి నిజాయితీ కి మారుపేరుగా పనిచేయడం ఎంతో అభినందించాల్సిన విషయమని అన్నారు. 34 ఏళ్లకు పైగా రైల్వే అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. అదేవిధంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందించాల్సిన విషయం అని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ ప్రభాకర్ రావు, ఆఫీస్ సూపరిండెంట్ సర్వేశ్వరరావు, జగన్నాథరావు, డివిజనల్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో రైతు హక్కులకు విఘాతం

రైతు, కార్మిక చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదు

సత్యాగ్రహ దీక్ష లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి

విజయనగరం: రైతు హక్కుల దినోత్సవం (కిసాన్ అధికార్ దివాస్) సందర్భంగా ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు విజయ నగరం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక మరియు కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా విజయనగరంలో ' సత్యాగ్రహం ' దీక్షను చేపట్టారు.

ఈ దీక్షకు సంఘీభావం తెలిపేందుకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్, మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ దీక్షలో పాల్గొన్న కుమారి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో దేశంలో రాజకీయ, ఆర్థిక సంక్షోభం నెలకొందని మోడీ పాలనలో బడుగు బలహీన వర్గాల వారికి, రైతులకు రక్షణ లేకుండా పోయిందని ఆమె ఎద్దేవా చేశారు. రైతు బిల్లు ప్రవేశపెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పాలనలో దేశం సుభిక్షంగా సస్యశ్యామలంగా ఉండేదని ఆమె తెలియజేశారు.

అక్టోబర్ 31వ తేదీని కిసాన్ అధికార్ దివాస్ గా పాటిస్తున్నట్లు సంకు తెలిపారు. కేంద్రం తెచ్చిన రైతు, కార్మిక చట్టాలను రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదన్నారు.2024 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఈ చట్టాలను రద్దు చేస్తామన్నారు.జగన్ కేంద్రం చేతిలో కీలుబొమ్మ గా మారిపోయారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక ప్రబుత్వాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఆమోదింపచేసుకున్న మూడు చట్టాలను తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.రైతులకు సంఘీభావంగా సత్యాగ్రహ దీక్ష చేసారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా డిసిసి ప్రెసిడెంట్ శరగడ రమేష్‌కుమార్, పిసిసి జనరల్ సెక్రటరీ బొడ్డు శ్రీను, సతీష్, డోలా శ్రీను, గురునాథ్, గొంపా గోవిందరాజులు, సునంధ, వెంకటరమణ, స్వర్ణ, అచ్చిబాబు, రామ్‌దాస్, వాసుదేవరావు, పరదేశి, మండల శ్రీను మరియు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

ఇగ్నోలో ఐక్యతా దినోత్సవం

- ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నివాళులు

విశాఖపట్నం : ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఈ రోజు అక్టోబరు 31 న ఇగ్నో ఘనంగా నిర్వహించింది. ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇగ్నో ఇన్ చార్జ్ ప్రాంతీయ సంచాలకులు డా. జి. ధర్మారావు సర్దార్ పటేల్ చిత్తరువుకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో అధికారుల చేత, ఉద్యోగులచేత "ఐక్యతా ప్రతిజ్ఞ"ను చేయించిన ఆయన, ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించారు. జాతీయ ఐక్యత దినోత్సవ వైశిష్ట్యాన్ని, మారుతున్న ప్రస్తుత ప్రపంచంలో భారతీయులందరూ ఐక్యంగా ఉండాల్సిన ఆవశ్యకతను, దానికోసం ఉద్యోగులతో సహా సామాన్య ప్రజానీకం ఎలా తమ భాద్యతలను నిర్వర్తించాలనే అంశాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో ఇగ్నో సహాయ రిజిస్ట్రారు ఏ.ఎల్.పి. రావు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవతరణ దినోత్సవానికి పక్కా ఏర్పాట్లు

జిల్లా రెవెన్యూ అధికారి ఎ.ప్రసాద్

విశాఖపట్నం : నవంబరు 1వ తేదీ ఆదివారం జిల్లా కలెక్టరు కార్యాలయములో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎ.ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఈ విషయమై శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డి.ఆర్.ఒ. తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు వుండాలన్నారు. ప్రధాన వేదిక నిర్మాణాన్ని డి.ఆర్.డి.ఎ. పి.డి ఆహ్వాన ఏర్పాట్లను డి.పి.ఒ. చూడాలన్నారు. సమాచార శాఖ డి.డి, సి.పి.ఒ.లు స్పీచ్ నోట్ తయారు చేస్తారని, ప్రెస్ ఎండ్ మీడియా ఏర్పాట్లను డి.డి. ఐ.పి.ఆర్ చూసుకోవాలని, పబ్లిక్ ఎడ్రస్ సిస్టమ్ ను సమాచార శాఖ ఇంజనీరింగు విభాగం నిర్వహించాలన్నారు. విశాఖపట్నం ఆర్.డి.ఒ. సమావేశ ప్రాంగణం నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

ఆలయ ముఖ ద్వారానికి శంకుస్థాపన

- ప్రతీ ఒక్కరూ అధ్యాత్మిక చింతన కల్గి ఉండాలి - మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అవంతి, మళ్ళా

గాజువాక : విశాఖ శ్రీ గౌరి సేవా సంఘం రామ మూర్తి పంతుల పేట శ్రీ పైడిమాంబ అమ్మవారిఆలయ ముఖ ద్వారము శంకుస్థాపన కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి ముందుగా శ్రీ పైడిమాంబ అమ్మవారి ని దర్శించుకుని,అనంతరం ఆలయ ప్రధాన అర్చకులుచే సాంప్రదాయబద్దంగా ఆలయ ముఖ ద్వారానికి కొబ్బరికాయ కొట్టి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మికత కల్గి ఉండాలని,తద్వారా మనశ్శాంతి తో పాటు, సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు.

ఈ కార్య క్రమంలో 43వవార్డు వైసిపి అధ్యక్షుడు ఆడారి శ్రీను, రామ్మూర్తి పంతులుపేట గౌరు సేవా సంఘం అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటేశ్వర్రావు, కార్యదర్శి మద్దాల వెంకట అప్పారావు, కొణతాల నర్సింగరావు, కోరిబిల్లి సురేష్ అధిక సంఖ్యలో స్థానికులు మహిళలు గౌరీ సేవాసంగమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దివ్య మృతికి కారణమైన రాజశేఖర్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

- మహిళా చేతన ప్రధాన కార్యదర్శి కత్తి పద్మ

విశాఖపట్నం : నిశ్చితార్థం చేసుకుని పెళ్ళికి నిరాకరించి జీవి ఆత్మహత్య కు కారణమైన నిందితుడు రాజశేఖర్ ను ను వెంటనే అరెస్టు చేయాలని మహిళా చైతన ప్రధాన కార్యదర్శి కత్తి పద్మ డిమాండ్ చేసారు. శనివారం పెదవాల్తేరు లోని నిందితుడి నివాసమైన బిఆర్స్ ఎంపైర్ అపార్ట్ మెంట్ వద్ద జరిగిన కార్యక్రమం లో మృతి చెందిన దివ్య తల్లి కొత్తపల్లి అరుణ తో కలిసి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కత్తి పద్మా మాట్లాడుతూ అక్కయ్య పాలెం జగ్గారావు బ్రిడ్జి పెద్ద నివాసముండే కొత్తపల్లి అన్న కుమార్తె దివ్య కోన రాజశేఖర్ పెళ్లి చేసుకుంటానని నిశ్చితార్థం చేసుకున్నాడు. అంతకుముందే అతనికి వేరే యువతి తో ఉన్న అక్రమ సంబంధం ఉందని తెలియడంతో అడిగినందుకు పెళ్లికి నిరాకరించడాని, తెలిపారు . పెళ్ళికొడుకు రాజశేఖర్ తీవ్రంగా దుర్భాషలాడడంతో దివ్య ఉరి వేసుకుని చనిపోయింది అన్నారు. దీనిపై నాలుగో పట్టణ పోలీస్టేషన్లో, ఎస్సీ ఎస్టీ సెల్ లో ఫిర్యాదు చేసినప్పటికీ రాజశేఖర్ కు అరెస్ట్ చేయలేదు అన్నారు. రాజశేఖర్ తాజాగా మరో అమ్మాయిని పెళ్లి చేసుకోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. దీంతో శనివారం రాజశేఖర్ నివాసం వద్ద ధర్నా నిర్వహించారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం ప్రకారం రాజశేఖర్ ను, దివ్య ను వేధించిన వారి స్నేహితులను, అతని తల్లిదండ్రులను అరెస్టు చేయాలి డిమాండ్ చేశారు. నిందితుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు వెంటనే రాజశేఖర్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చివరికి కేసు నమోదు అయిన నాలుగో పట్టణ స్టేషన్ సిఐ బాధితులకు నచ్చచెప్పి నిందితులను అరెస్ట్ చేసేందుకు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో మహిళా చేతన సంస్థ కార్యకర్తలు, న్యాయవాది బొడ్డేటి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాడుతా తీయగా విజేత హర్షిత కు సత్కారం

విశాఖపట్నం : ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం నేతృత్వంలో నిర్వహించిన ఈ టీవీ పాడుతా తీయగా కాంటెస్టులో విజేతగా మూడు లక్షలు గెలుచుకున్న విశాఖ వాసి పి.వి. సాయిలక్ష్మి హర్షిత ను ఘనంగా సత్కరించారు. యాక్మి, పైడా కౌశిక్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం దండుపర్తి వద్ద ఉన్న ఫార్చూన్ ఇన్ శ్రీకన్య లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాయని హర్షిత మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి 18 మంది గాయకులు ఎంపిక కాగా 27 ఎపిసోడ్స్ టెలికాస్ట్ అయ్యాయన్నారు. వీటిలో 19 పాటలు పాడి 9 సార్లు బెస్ట్ ఆఫ్ ద వీక్ అవార్డ్స్ పొందానని ఆనందం వ్యక్తం చేశారు. రామా కనవేమిరా పాటకు ఎస్పీ బాలు వారి తండ్రి పేరిట 10 వేలు ప్రత్యేక బహుమతి అందజేయడం మరువలేని గొప్ప అదృష్ట మన్నారు. స్థానికంగా ఐవిఎల్ శాస్త్రి స్థాపించిన సంగీత జనకులంలో ఆడికొండ వెంకటరావు, ఏయు సంగీత విభాగాచార్యులు కె.సరస్వతి, ఆర్.ఉదయ్ కుమార్ ల వద్ద సంగీతం నేర్చుకున్నానారు. తనను గౌరవరీతిలో సత్కరించి ప్రముఖుల్ని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రావు గోపాలరావు స్మారక నాటక పరిషత్ చీఫ్ ఏడ్వాయిజర్ బొడ్డేటి జగత్ రావు, సంఘ సేవకులు పి.అప్పల రాజు, పి.బాలరాజు ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, కళా సేవకులు జె.ఎం.ఆర్ నెహ్రూ, యాక్మి వ్యవస్థాపక అధ్యక్షులు పి.ప్రతాప్ కుమార్, నిర్వాహకులు పి.మరియాదాస్, పి.ఆనంద్ కుమార్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ పోర్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

విశాఖపట్నం : జాతీయ ఐక్యత దినోత్సవాన్ని కేంద్ర నౌకాయాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆన్ లైన్ ద్వారా శనివారం నిర్వహించారు. దివంగత నేత సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 31 ని జాతీయ ఐక్యత దినోత్సవం గా ప్రకటించింది. కేంద్ర నౌకా యాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐక్యతా దినోత్సవం లో దేశంలోని ప్రధాన ఓడరేవుల చైర్మన్లు ఉన్నతాధికారులు ఆన్లైన్లో ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ తరఫున చైర్మన్ రామ మోహనరావు మరియు సెక్రటరీ వేణుగోపాల్ పోర్టు ఉన్నతాధి కారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వివేకానంద సంస్థలో

ఘనంగా 'ఉక్కుమనిషి' జయంతి వేడుకలు - పలు సేవా కార్యక్రమాలు..

విశాఖపట్నం : శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో.. 'ఉక్కుమనిషి' 'సర్దార్' వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్య క్రమాలు నిర్వహించారు. పేదలకు అన్నదానం చేశారు. వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. సర్దార్.. 'భరత మాత ముద్దుబిడ్డ' అని సూరాడ అప్పారావు కొనియాడారు.. సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ మహాకామేశ్వరీ పీఠంలో ఆశ్వీయుజ పౌర్ణమి పూజలు

విశాఖపట్నం : శ్రీ మహాకామేశ్వరీ పీఠంలో తొలుత గోపూజతో ప్రారంభమయ్యాయి. పీఠంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకము, అఖండ క్షీరాభిషేకము. అనంతరం అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. యుద్ధనపూడి అయ్యన్నపంతులు ఆధ్వర్యంలో 'సవావరణార్చన' జరిగింది. పౌర్ణమి సందర్భంగా కాలసర్ప దోష నివారణ, నాగశాంతి మహాయజ్ఞము నిర్వహించారు. నాగ ప్రతిష్ట నిర్వహించారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో

ఏఐటీయూసీ వందేళ్లుగా కృషి

- ఏ.జె.స్టాలిన్

గాజువాక: భారతదేశం లో వంద సంవత్సరాలుగ కార్మికుల సమస్యల పరిష్కరం లో అనేకమైన పోరాటాలు చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎజె స్టాలిన్ అన్నారు. పెద గంట్యాడ సిపిఐ కార్యాలయంలో ఏఐటీయూసీ100 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా పెద గంట్యాడ ఎరియా కార్యదర్శి యేల్లేటి శ్రీనివాస రావు అధ్యక్షతన శనివారం జరిగిన ఈ కార్యక్రమం ఏ జె స్టాలిన్ పాల్గొని మాట్లాడారు. దేశంలో ఉన్న పరిశ్రమలలో పనిచేస్తున్న సంఘ టిత, అసంఘటిత రంగ కార్మికుల పక్షాన ఉంటూ వారికి అండగా నిలబడి ఎన్నో కార్మిక సమస్యల్ని పరిష్కరయించిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటు పరం చేస్తుందని, 32మంది బలిదానం తో వేలాది ఎకరాల లో స్థాపించిన విశాఖ ఉక్కును 'పోస్కో'వారికి అమ్మకానికి పెట్టడం అన్యాయమన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలతో ఒక ఫ్రంట్ ఏర్పాటు చేసి ఉద్యమించాలన్నారు, పార్టీ సీనియర్ సభ్యులు కసిరెడ్డి సత్యనారాయణ, టి.సాంబమూర్తి, చినగంట్యాడ కార్యదర్శి ఏ. విష్ణుమూర్తి, పి.దుర్గ రావు, వై దేములు, కృష్ణ, గణేష్, ఆనంద్ తదితరులు పాల్గొని ఏఐటీయూసీ పతాకనికి సెల్యూట్ చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కార్యకర్తలు తదితరులు హాజరయ్యారు.

ఎస్డీఐ లో సమైక్యతా దినోత్సవం

విశాఖపట్నం : ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 145 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని దీన్ దయాళ్ పురంలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో శనివారం నాడు జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. డీజీఎం డా.నరసింహదాసు మాట్లాడుతూ స్వతంత్రతానంతర పరిణమాలలో పటేల్ పోషించిన పాత్రని భారత జాతి ఎన్నటికీ మరువజాలదని, ఐక్యతే దేశాభివృద్ధికి వెన్నెముకయని పేర్కొన్నారు. అక్టోబరు 27 న మొదలైన నిఘా వారోత్సవాలలో భాగంగా యువతకోసం విభిన్న పోటీలను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు చీఫ్ మేనేజర్ మహేష్ తెలిపారు. చరవాణినుపయోగించి లఘు సందేశం, ఒక నిమిషానికి మించని వీడియో ను హిందుస్థాన్ పెట్రోలియం వారికి 99511 68722 నంబరుకి నవంబరు 1 లోగా పంపించి డ్రాలో ఎన్నికైన వారు నగదు బహుమతులు కూడా పొందవచ్చునని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అందరిచే ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు, శ్రీను, దీప్తి, సుమిత్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ నెల 7న

మెగా వర్చువల్ లోక్ అదాలత్ విజయవంతం చేయండి

- ఎక్సైజ్, పోలీస్ అధికారుల సమావేశంలో

చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పి.ఆర్.రాజీవ్

సమావేశంలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్.రాజీవ్

చోడవరం : ఈ నెల 7న జరగబోయే మెగా వర్చువల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చోడవరం కోర్టు సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ పి. ఆర్. రాజీవ్ అన్నారు. స్థానిక కోర్టుల సముదాయంలో ఎక్సైజ్, పోలీస్, బ్యాంకు అధికారులతో శనివారం లోక్ అదాలత్ పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడ దగ్గ కేసులన్నీ పరిష్కారమవు తాయని, దీనిని కక్షిదారులు, ఫిర్యాదులు సద్వినియోగం చేసు కునేలా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, ఎక్సైజ్, మోటారు, కుటుంబ తగాదాలు తదితర కేసులన్నీ పరిష్కరించుకునే సదవకాశం ఉందని పేర్కొన్నారు.

సమావేశానికి హాజరైన ఎక్సైజ్, పోలీస్ ఇతర శాఖల అధికారులు

కేసుల పరిష్కారానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, సాంకేతిక దృశ్య శ్రవణ విధానం ద్వారా ఈ మెగా వర్చువల్ లోక్ అదాలత్ కేసులు పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి ఉమా దేవి, చోడవరం కోర్టు పరిధిలో గల ఎక్సైజ్, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఫార్మా వ్యర్థాల వలన నష్టపోయిన రైతులను పరామర్శించిన

పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి ఆధీప్‌రాజ్

పరవాడ : జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ పరిశ్రమల నిర్లక్ష్య వైఖరి వలన శుక్రవారం ఉదయం పెద్ద చెరువు లోని చేపలు పెద్ద సంఖ్యలో మృతి చెందిన సంగతి విధితమే దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెంది శనివారం పెద్ద చెరువు వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వీరిని స్థానిక శాసనసభ్యులు అన్నం రెడ్డి అధీప్ రాజ్ పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫార్మా రసాయన వ్యర్థాలను మంచి నీటి చెరువులలో కి వ్యర్థాలను వదిలివేసే వేయడం క్రమించరాని నేరం అని అన్నారు. దీని వలన పంట పొలాలు మరియు తెలుగు లో గల మత్స్య సంపద పూర్తిగా నాశనం అయిపోయాయి అని అన్నారు. దీనిపై ఇప్పటికే ఉత్తరాంధ్ర పార్టీ ఇంచార్జ్ మరియు రాజ్యసభ సభ్యులు వేణుంబాక విజయ సాయి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆయన రెండు మూడు దినములలో నష్టపోయిన రైతులను పరామర్శించి సంబంధిత వ్యక్తుల పై చర్య తీసుకుంటారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీ ఈ సి సభ్యులు పైల శ్రీనివాసరావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామనాయుడు, మండల పార్టీ ప్రెసిడెంట్ సిరిపురపు అప్పలనాయుడు, జడ్పిటిసి అభ్యర్థి పైలా సన్యాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

విజయభాను సంపాదకీయం

సాగు పెరిగితేనే ఆహారభద్రత

ప్రతి ఒక్కరికీ ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడం, ప్రజల్లో ఈ విషయంలో చైతన్యం నింపాలనే ఉద్దేశంతో ఐరాస 1945 అక్టోబర్ 16న ఆహార, వ్యవసాయ సంస్థను ప్రారంభించింది. 1981 నుంచి ఇదేరోజును ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఈ రోజుల్లో అన్నం విలువను అందరూ గుర్తించడం లేదు. అన్నం తినేవాడికన్నా దానిని పండించేవారికి దానిమీద మమకారం ఎక్కువ.

ఆహారాన్ని పారేయడానికి ఒక్క నిమిషం చాలు, కానీ ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం నాలుగు నెలలు పడుతుంది. ఈ శ్రమ విలువను, ఆహార ప్రాధాన్యాన్ని తెలియక చాలామంది దానిని వృథా చేస్తుంటారు. తొలి ఆహార దినోత్సవం నాడు ఆహారానికి తొలి ప్రాధాన్యమన్నది ప్రధాన లక్ష్యంగా నిర్దేశించారు. గతంలో 28వ ఆహార దినోత్సవం సందర్భంగా సంక్షోభ సమయంలో ఆహార భద్రత అన్నదానిని ప్రధాన అంశంగా తీసుకున్నారు.

ప్రపంచంలో డబ్బు శాతం మందికి జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగంలో పలు దేశాల్లో ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతున్నాయి. వాతావరణ మార్పులు, వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావాల వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఆకలి, పేదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వ్యవసాయ రంగాన్ని ఇతోధికంగా ప్రోత్సహించేందుకు ఈ రంగంలో పెట్టుబడులు పెంచాల్సి ఉంది. ఆహారం లేనిదే జీవం లేదు. తగినంత ఆహారం లేకుండా ప్రపంచంలో ఎంతోమంది అల్లాడిపోతున్నారు. నాగరిక సమాజంలో మానవులు తమకు అవసరమైన ఆహారాన్ని సంపాదించుకునే వీలు కూడా లేని ప్రదేశాలు ఇంకా ఉండటం మనం సాధించామనుకుంటున్న అభివృద్ధికి అవమానం. వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టిపెట్టి అధికంగా నిధులు కేటాయిస్తే ఆహారం కోసం అలమటించేవారి సంఖ్య అనూహ్యంగా తగ్గిపోతుంది. వ్యవసాయ భూమిని ఎట్టి పరిస్థితుల్లో వ్యవసాయేతర కార్యకలాపాలకు ఉపయోగించకూడదు. వ్యవసాయ రంగానికి అదనపు పెట్టుబడులతోపాటు పరిశోధక, మౌలిక సదుపాయాల కల్పన, నీటిపారుదల నిర్వహణ, మార్కెటింగ్ సదుపాయాలు, ఆహార ధాన్యాల నిల్వలకు సరిపడా గిడ్డంగులు, కూరగాయలు, పండ్ల నిల్వలకు శీతల గిడ్డంగులు ఉన్నప్పుడే ఆ రంగం విలసిల్లుతుంది. వ్యవసాయదారులకు, వినియోగదారులకు లబ్ధి కలిగించడానికి మధ్యవర్తుల ప్రమేయం తొలగించాలి.

ప్రపంచవ్యాప్తంగా ఈ దిశగా కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నట్టనిపిస్తున్నా ప్రజలందరికి సత్ఫలితాలు మాత్రం అందడం లేదు. ఈనాటికీ అన్నం లేక విలవిల్లాడుతున్న దేశాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నవే. ఆకలిచావులు, పసిపిల్లల మరణాలు బాధాకరం. ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయిన ఆకలి, పోషకాహార లోపం, దారిద్ర్యం సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించకుంటే పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతుంది. ఆహార అభద్రత సమస్యకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలి. ప్రపంచంలో అన్ని రకాల వ్యవసాయోత్పత్తుల వృద్ధి రేటు తగ్గుతున్నది. 2050 నాటికి ప్రపంచ జనాభా 1000 కోట్లకు పెరగవచ్చు అనే అంచనా ఉంది. ఆ ప్రజలకు ఆహారం అందించాలంటే ప్రపంచంలో వ్యవసాయోత్పత్తులు 70 శాతం మేరకు పెరగాలి. అభివృద్ధి చెం దిన దేశాల్లో రెండింతలు కావా లి. ఇదంతా కార్యరూపం దా ల్చాలంటే వాతావరణ మార్పులను ఎదుర్కోవాలి, ప్రకృతి వనరులను రక్షించుకోవాలి. రైతులకు గిట్టుబాటయ్యేలా కార్యాచరణ పథకాలు అమలుపరచాలి.

మహిళా శక్తిని లోకానికి చాటిన ధీశాలి ఇందిరా

- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి వేడుకలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి

విశాఖపట్నం: భారతదేశ రాజకీయ చరిత్రలో గర్వించదగ్గ నాయకురాలు స్వర్గీయ ఇందిరాగాంధీ అని కొనియాడారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి. భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 36వ వర్ధంతి సందర్భంగా శనివారం ఉదయం జైల్ రోడ్డు వద్ద ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమణి కుమారి మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధాని మరియు రెండుసార్లు ప్రధానమంత్రిగా చేశారని, మరియు కాంగ్రెస్ పార్టీలో లో ఎన్ని ఉన్నతమైన పదవులు చేశారని, దేశ రాజకీయ చరిత్రలో నడిపించగల చరిష్మా గల నాయకురాలు ఇందిరాగాంధీ. తన పదవీ కాలంలో బ్యాంకుల జాతీయకరణ మరియు బడుగు బలహీన వర్గాల వారికి ఎంతమందికి ఉపయోగపడే విధంగా పరిపాలన సాగించారని దేశంలో పేదల కోసం గరీబీ హటావో పథకాన్ని మరియు 20 సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు 1974 లో అణుశక్తి పరీక్షలు జరిపి దేశాన్ని ప్రపంచంలో అను శక్తి సామర్థ్యం గల దేశంగా ఆమె తెలిపారు. ఇంద్ర గాంధీ రాజీవ్ గాంధీ మరణానంతరం ఈరోజు వరకు అటువంటి పాలన అందించే ప్రధానమంత్రి ఎవరు లేరని గాంధీ కుటుంబ దేశానికి చేసిన సేవలకు దేశ రుణపడి ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గొంప గోవింద్ ,సునందా, సుధాకర్, వెంకటరమణ, బమ్మిడి గంగాధర్, స్వర్ణ, ఉరుకుటు అచ్చిబాబు, పరదేశి, మండలి శ్రీనివాస్, వైయస్ జగన్, శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ప్రభుత్వం

- త్వరలోనే పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తాం - విజయసాయిరెడ్డి కి ఘనంగా సత్కారం

విశాఖపట్నం : జర్నలిస్టులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యులు.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

వి.విజయసాయిరెడ్డి అన్నారు. శనివారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు నగరం లో విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా . ఘనంగా సత్కరించి సింహాద్రినాధుడు జ్ఞాపిక ను బహుకరించారు. తదుపరి జర్నలిస్టులకు సంబం ధించిన పలు అంశాలను శ్రీనుబాబు ప్రస్తావించారు. పెండింగ్ సమస్యలను పరిష్కరిం చేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విజయ్ సాయిరెడ్డి హామీ ఇచ్చారు.

ఇందిరాగాంధీకి నివాళ్లు అర్పించిన యుగంధర్

కొయ్యూరు : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 36వ వర్ధంతి సందర్భంగా నర్సీపట్నంలో వ్యవసాయ రైతులతో కలిసి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పండా యుగంధర్‌రావు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానిగా దేశానికి ఎన్నో సంస్కరణలు తెచ్చారన్నారు. ఈమధ్యకాలంలో భారతీయ జనతాపార్టీ అధికారంలో రైతు వ్యతిరేకమైన బిల్లులను తీసుకువచ్చి రైతుల జీవితాలను ప్రైవేట్, కార్పొరేట్లకు తాకట్టు పెట్టిందని, దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోం దన్నారు. రైతుల సమక్షణా కాంగ్రెస్ పార్టీ నిలబడి పోరాటం చేస్తుందని తెలియజేశారు.

శ్రీశైలం డ్యాం దిగువ ఏర్పడిన గొయ్యి తక్షణమే ఫిల్ చేయాలి

- బొలిశెట్టి సత్యనారాయణ డిమాండ్



డాబాగార్డెన్స్ : విశాఖపట్నంలో జరిగిన పత్రికా సమావేశంలో జల్ జన్ జోడో, జలబిరదారి జాతీయ కన్వీనర్ బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీశైలం డ్యాం దిగువన ఏర్పడిన గొయ్యిని (ప్లన్జ్ పూల్) 11 నెలల క్రితం డాక్టర్ రాజేంద్ర సింగ్ (వాటర్ మాన్ ఆఫ్ ఇండియా) స్వయంగా పరిశీలించి, దీనిని తక్షణం ఫిల్ చేయాలి తద్వారా ఇప్పుడు ఏర్పడిన గొయ్య నుంచి డామ్ వైపు అది విస్తరించకుండా నిరోధించవచ్చని లేకుంటే శ్రీశైలం డ్యామ్ కి ముప్పు వాటిల్లవచ్చు అదే జరిగితే ఆంధ్రప్రదేశ్లో చాలా భాగం ముంపుకు గురై ప్రాణనష్టం, పంటనష్టం మరియు అపార ఆస్తినష్టం కలిగిస్తుందని, అటువంటి విపత్కర పరిస్థితి నుండి ఆంధ్రప్రదేశ్ ని కాపాడమని, అలాగే ఈ శ్రీశైలం డాం తెలంగాణకు కూడా నీటిని అందిస్తుంది కాబట్టి తెలంగాణ ప్రజలు కూడా ఇబ్బందులకు గురి కాకుండా చూడండి అని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నవంబర్ 19 2019లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ద్వారా నివేదించారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ నీటి పారుదల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించి నేను మంత్రిగా అధికారికంగా ఇన్ఫర్మేషన్ మొత్తం తీసుకున్నాను, శ్రీశైలం డ్యామ్ గాని దిగువనున్న ప్రాంతానికి ఎటువంటి నష్టం లేదు, ఇటువంటి తప్పుడు ప్రచారాలు ఇతర మీడియా హౌస్ తో కలిసి చేయొద్దని డాక్టర్ రాజేంద్ర సింగ్ గారిని ప్రజల ముందు దోషిగా చిత్రించడానికి విష ప్రయత్నం చేశారు. తర్వాత నేను డాక్టర్ రాజేంద్ర సింగ్ తరపున మీడియా సమావేశం ఏర్పాటు చేసి డాక్టర్ రాజేంద్ర సింగ్ డామ్ క్రాక్ ఇచ్చింది అనిగానీ పగిలిపోతుంది అనిగాని చెప్పలేదు, అక్కడ ఏర్పడిన (ప్లన్జ్ పూల్) పెద్ద గొయ్యిని తక్షణం పూడ్చికపోతే అది మరింతగా డామ్ వైపు విస్తరిస్తే డామ్ కింద నుంచి నీరు ప్రవహించడం తద్వారా డాముని బలహీనపరచడం అలాగే డామ్ ప్రమాదంలో పడే అవకాశం ఉంది అదే జరిగితే ఆంధ్రప్రదేశ్ కి ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ కూడా ఆర్థికంగా నష్టపోతాయి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు కాబట్టి మీరు డ్యామ్ రిహాబిలిటేషన్ అండ్ ఇంప్రూమెంట్ ప్రాజెక్ట్ 2 ఇది ప్రపంచ బ్యాంకు ఆర్థిక సాయంతో నడుస్తుంది అక్కడ నుంచి ఈ డ్యాం మరమ్మతులకు వనరులు సమకూర్చుకోవచ్చు ఇప్పుడైతే ఈ గొయ్యి పూడ్చడానికి 60 కోట్లు సరిపోతుంది అదే నిర్లక్ష్యం చేస్తే వందల కోట్లు ఖర్చు చేయవలసి వస్తుంది అని ఆయన చెప్పమన్న విషయం నేను ప్రెస్ మీట్ పెట్టి 22 నవంబర్ 2019 చెప్పడం జరిగింది ఇది గతం. ఇప్పుడు వర్తమానంలోకి వద్దాం, నిన్ననే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేసినట్టు మీడియాలో వచ్చింది అది ఏమిటంటే కేంద్ర అధ్యయన బృందం శ్రీశైలం డాం ని క్షుణ్ణంగా పరిశీలించి ప్లంజ్ పూలు ఏర్పడిందని అది 100 మీటర్ల లోతు సుమారు 600 మీటర్ల పొడవు ఉందని దీనిని కప్పడానికి దాదాపు తొమ్మిది వందల కోట్లు ఖర్చవుతుందని, ఈ శ్రీశైలం ప్రాజెక్టు ఆంధ్ర కి తెలంగాణ ప్రాంతానికి నీటి వనరులు సమకూరుస్తుంది కనుక ఈ కర్చుని రెండు రాష్ట్రాలు భరించాలని మీరు ఆదేశిస్తే బాగుంటుందని జలశక్తి మంత్రిని కోరారు. అంటే గతంలో డాక్టర్ రాజేంద్రసింగ్ చెప్పినట్టు అక్కడ ఒక గంట ఉంది అది ఈ వరదల్లో మరింత పెరిగిందని మనకు అర్థమవుతుంది అటువంటప్పుడు గతంలో జలవనరుల శాఖ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ప్రెస్ మీట్ పెట్టి డాక్టర్ రాజేంద్ర సింగ్ చెప్పింది అబద్ధమని అతను చెప్పింది సత్యదూరమైన రాజేంద్ర సింగ్ గారు చెప్పిందే నిజమని, దానిని కప్పిపుచ్చే ప్రయత్నం రాజ్యాంగబద్ధంగా ప్రమాణం చేసి నియమితుడైన ఒక మంత్రిగా నేను చేయవలసిన పని కాదని చెప్పి ఆ పదవినుంచి తప్పుకోవాలి. ఈ విషయం ఆవేదనతో స్వయంగా డాక్టర్ రాజేంద్ర మీడియాతో జూమ్ ద్వారా చెప్పేరు. దానిని చూసే నేను స్వయంగా శ్రీశైలం డ్యామ్ వద్దకు వెళ్లి పరిశీలించిన తర్వాతే డామ్ సైట్ నుంచే ప్రభుత్వానికి విన్నవించాను అని అటువంటి తన విన్నపాన్ని కాతరు చేయకపోగా నా మీద బురద చల్లడానికి ప్రయత్నించిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ తో ప్రజలకి క్షమాపణ చెప్పించి ఆయన ఆ శాఖ నుంచి బదిలీ చేయమని, వీలైతే భర్తరఫ్ చేయమని రాజేంద్ర సింగ్ గారు చెప్పడం జరిగింది. అలాగే జలశక్తి మంత్రిత్వ శాఖ ఆమోదం గురించి వేచి చూడకుండా, సత్వరం శ్రీశైలం దిగువ భాగాన ఏర్పడిన గుంటను తక్షణమే పుడ్చే కార్యక్రమం చేయాలని ఈ విషయంలో ఎటువంటి ఆలస్యం చేయవద్దని ముఖ్యమంత్రి గారికి సలహా ఇచ్చారు. జల్ జన్ జోడు జాతీయ కన్వీనర్ గా నేను అనిల్ కుమార్ యాదవ్ తక్షణమే ఒక మీటింగ్ పెట్టి డాక్టర్ రాజేంద్ర సింగ్‌కి బహిరంగ క్షమాపణ కోరాలని, అలాగే ముఖ్యమంత్రి గారు శ్రీశైలం డ్యామ్ కింద ఏర్పడిన కొయ్య విస్తీర్ణం ఎంత దాన్ని మరమ్మతు చేయడానికి అవసరం అయ్యే ఖర్చు ఎంత అన్నది బహిర్గత పరచాలని కోరారు. మంత్రి అనిల్ కుమార్ యాదవ్ నీ ఆశాఖ నుంచి సత్వరమే తప్పించి మరింత సమర్థవంతమైన నాయకుడికి అప్పచెబుతారని ఆశిస్తున్నాను అన్నారు. నాకు ఇంకొక ఆసక్తికరమైన విషయం ఈరోజు ఉదయం నాలుగు గంటల ప్రాంతంలోనే టైమ్స్ ఆఫ్ ఇండియాలో కర్నూలు చీఫ్ ఇంజనీర్ ఇరిగేషన్ ఆర్ మురళినాథ్ రెడ్డి డ్యామ్ కి ఇబ్బంది లేదు అంతా బాగానే ఉంది, ప్లన్జ్ పూల్ లో చిన్న చిన్న పాచెస్ ఉన్నాయి అవి సర్వసాధారణం మేము నిరంతరం ఈ ప్రాజెక్టు విషయంలో రివ్యూ చేస్తూనే ఉన్నాం కాబట్టి కావలసిన అవసరం లేదు అన్నారు. అంటే ముఖ్యమంత్రి 900 కోట్లు ఖర్చు అవుతుంది శ్రీశైలం డ్యాం కి ప్రమాదం ఉంది అని చెప్పడం అబద్ధమా? లేదా ముఖ్యమంత్రి ప్రమాదం ఉందని చెప్పిన 24 గంటల్లోనే అసలు అక్కడ ప్రమాదం లేదు ఖర్చు లేదంటున్నారు చీఫ్ ఇంజనీర్ శ టైమ్స్ ఆఫ్ ఇండియా ఇచ్చినది అబద్ధమా?? చీఫ్ మినిస్టర్ 900 కోట్లు ఖర్చు అవుతుంది అంటున్నారు చీఫ్ ఇంజనీర్ గారు ఖర్చే లేదు అంటున్నారు ప్రజలకి నిజం తెలియాల్సిన అవసరం ఉంది కాబట్టి ముఖ్యమంత్రి చీఫ్ ఇంజనీర్ గారు మీరు ఇద్దరు డిస్కస్ చేసుకొని అనిల్ కుమార్ యాదవ్ ద్వారా ప్రజలకు నిజాలు తెలుపుతారో క్షమాపణలు కొరుతారో తేల్చుకోండి అని సవాల్ విసిరారు.

పటేల్ స్ఫూర్తి తోనే రక్షణ బలగాలు

దేశ సరిహద్దులను, అంతర్గత భద్రతను కాపాడుతున్నాయి

విశాఖ జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావు

విశాఖపట్నం: సర్దార్ వల్లభాయ్ పటేల్ 145 వ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవం(రాష్ట్రీయ ఏక్తా దివస్)ను ఘనంగా నిర్వహించారు. మన దేశ తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితోనే రక్షణ బలగాలు దేశ సరిహద్దులను మరియు అంతర్గత భద్రతను కాపాడుతున్నాయని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపిఎస్ పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 145 జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ బొడ్డేపల్లి కృష్ణారావువు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ... భారత దేశపు ఉక్కు మనిషిగా పేరొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమర యోధుడిగా అనేక సేవలు అందించాడన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా రాజరిక సంస్థానాలను విలీనంలో చేయడానికి గట్టి కృషి చేశారని గుర్తు చేశారు. పటేల్ చేసిన సేవలకు ప్రభుత్వం గురించి 1991 సంవత్సరంలో "భారతరత్న" అవార్డును కూడా ప్రదానం చేయడం అభినందనీయమన్నారు.

పదవీ విరమణ పొందిన అధికారులకు ఆత్మీయ వీడ్కోలు...

అదనపు ఎస్పి (క్రైమ్) పి.రారాజు ప్రసాద్ సేవలు చిరస్మరణీయం పదవీ విరమణ పొందిన అధికారి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐ.పి.ఎస్., మాట్లాడుతూ దాదాపు 32 సం.ల పాటు అంకిత భావంతో పోలీసు శాఖ కు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐ.పి.ఎస్., పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారిని ఎస్పీ బి.కృష్ణారావు ఐ.పి.ఎస్ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి నిబద్ధతతో విధులు నిర్వర్తించినందుకు పోలీసు శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. మీ ఉద్యోగ జీవితం లో పదవి విరమణ తరువాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. మరో పదేళ్ళ పాటు మీ అనుభవాలను పోలీసుశాఖకు సమాజానికి అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పిలు ఎస్.అప్పలనాయుడు, ఆర్.ప్రవీణ్ కుమార్, మళ్ళామహేశ్, ఆర్.పి.ఎల్.శాంతి కుమార్, ఇన్స్పెక్టర్ లు జి.వెంకటరమణ, కెకెవి.విజయ్ నాథ్, సి.హెచ్.ప్రసాద్, రేవతమ్మ, ఆర్.ఐలు మురళి మోహన్, అరవింద్ కిశోర్, రామకృష్ణ, వెంకటరావు ఎస్సైలు కుమార్ స్వామి, నాయుడు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటియుసి స్థాపించి 100 సం॥రాలు నిండిన సందర్భంగా
ముఠా కార్మికుల ప్రదర్శన

విశాఖపట్నం : భారతదేశంలో ఏఐటియుసి స్థాపించి 100 సం॥రాలు నిండిన సందర్భంగా శనివారం మధురవాడ జీవీఎంసీ జోనల్ కార్యాలయం నుండి సీపీఐ కార్యాలయం వరకు ముఠా కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఏఐటియుసి పతాకాన్ని సీనియర్ కార్మిక నాయకుడు టి.సత్యనారాయణ ఎగుర వేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ విశాఖ నగర కార్యదర్శి ఎం పైడిరాజు మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక సమస్యలు పరిష్కరించేందుకు మొట్టమొదటిగా 1920 సంఎరంలో అక్టోబర్ 31వ తేదీన బొంబాయి నగరంలో లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఎఐటియుసి ఏర్పడిందని నేడు 100 సం॥రాలు పూర్తి చేసుకున్న కార్మిక సంఘం దేశంలో మరొకటి లేదు అసడంలో సందేహం లేదని అన్నారు.ఇంతటి సుదీర్ఘ చరిత్ర కలిగిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వ రంగ పరిశ్రమల పరిరక్షణ కోసం, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన ఏకైక సంఘం ఏఐటియుసి. నేడు 100 సం॥రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వార్షికోత్సవాలను దేశంలో కార్మికవర్గం ఒక పండుగ దినంగా జరుపుకుంటుందని అన్నారు.

పతాకావిష్కరణ చేసిన సత్యనారాయణ మాట్లాడుతూ నేడు కార్మికులకు ఉన్న చట్టాలన్ని ఎఐటియుసి పోరాటాల ద్వారా ప్రాణత్యాగాల ద్వారా సాధించినవేనని నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ యజమానులకు అనుకూలంగా మార్పులు చేస్తూ 44 చట్టాలను 4 కోట్లుగా చేసి కార్మిక హక్కులను హరిస్తుందని రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలు పెంచకుండా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుంది. ఈ చర్యలను తిప్పికొడుతూ దేశంలో అన్ని కార్మిక సంఘాలను ఐక్యం చేసి నవంబర్ 26వ తేదీన సార్వత్రిక సమ్మె పోరాటానికి ఎఐటియుసి సిద్ధం అవుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ముఠా కార్మిక సంఘం నాయకులు ఎం బంగారయ్య కృష్ణ అప్పలరాజు కె.మేఘారావు, జి.వేలంగినిరావు వి.సత్యనారాయణ, ఎం.సన్ని పాత్రుడు, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యాదవ సంఘ యువజన
మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీదేవి

మధురవాడ : రాష్ట్ర యాదవ సంఘం యువజన మహిళా ఉపాధ్యక్షరాలుగా ఒమ్మి శ్రీదేవి యాదవ్ ను శుక్రవారం నియమించారు.

రాష్ట్ర యాదవ్ సంఘం అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా శుక్రవారం ఆమె నియామకపత్రం అందుకున్నారు.

అనంతరం శ్రీదేవి మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా మరియు రాజకీయంగా వెనకబడిన యాదవజాతి అభ్యున్నతి కోసం కృషి చేస్తాను అని అలాగే తనకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర, జిల్లా, మండల నాయుకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలకు మరింత చేరువలో సచివాలయ సేవలు

విశాఖపట్నం : కంచరపాలెం పరిధిలోగల గ్రామ సచివాలయం. నెం. 1086302 నగర సచివాలయం సుభాష్ నగర్ తుమ్మలపాలెం సిబ్బంది పనితీరును తెలుసుకొని వారికి సూచనలు సలహాలు ప్రజలకు మరింత చేరువ కావాలని తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రావు జోనల్4 కమిషనర్ సింహాచలం, మూర్తి, ఆర్ఐ నీలకంఠం ఆర్ఐ లక్ష్మి, రామ్ చేత సచివాలయం సెక్రటరీ రెడ్మీ లక్ష్మి, కృష్ణ ఉమెన్ పోలీస్ శ్రీలక్ష్మి రెవెన్యూ విఆర్కె గౌతమ్ భరత్ ఏఎన్ఎం హెల్త్ సెక్రెటరీ శ్రీదేవి మేరీ వాలెంటర్ల్ జగదీష్ రాజేష్ కరెడ్ల రేవతి మేరీ ప్రసన్న శ్రీనివాసరావు విజయ్ కుమారి లావణ్య మురళి కృష్ణ సరిత కుమారి వెంకట్ లక్ష్మి పుష్పలత వినీత త్రివేణి నాగ దుర్గ లక్ష్మి భాగ్య సరస్వతి యామని వాలంటరీ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

డివిజన్ బయోమెట్రిక్ డివైస్ లో ప్రాబ్లం 1 సెకండ్ ప్రాబ్లం ఏమిటి పెన్షన్ రోజు సర్వర్ ప్రాబ్లం బాగా ఇబ్బంది పడుతుంది అని తెలిపారు వాలంటీర్లు సెక్రటరీలు బాగా పని చేశారు మీరు ముందు కు ఇలాంటి సేవలు ప్రజలకు అందిస్తారని కోరారు.

ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం ద్వారా రైతులకు మేలు
అరకు ఎంపి మాధవి

కొయ్యూరు : విశాఖపట్నం ఎంవిపి కాలనీలోని అరకు ఎంపి క్యాంపు కార్యాలయంలో వైయస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం కరపత్రాన్ని అరకు ఎంపి గొడ్డేటి మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎప్పటికి కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న వైయస్సార్ ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ జిఎస్.సత్యనారాయణ, ఏఈ నాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వంకు ఆదాయం తెచ్చేందుకు చర్యలు
విశాఖ అటవీ సంరక్షణ అధికారి రామ్మోహన్‌రావు

కొయ్యూరు : ప్రభుత్వానికి ఆదాయం తెచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని విశాఖపట్నం అటవీ సంరక్షణ అధికారి రామ్మోహన్‌రావు తెలిపారు. శనివారం కె.నల్లగొండలో గల 1965 టిపి ప్లాంటేషన్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా వాటిని నరికి గొలుగొండ డిపోకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట డిఎఫ్ఒ వినోద్‌కుమార్, అటవీ పరిధి అధికారి షఫీ, డివైఆర్ఒ కె.వెంకటరమణ, ఎఫ్ఒఒ ఎ.శ్రీరాములు, ఏబిఒ కె.దుర్గాప్రసాద్, అటవీ సిబ్బంది, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

రాజధాని రాకతో విశాఖకు మహర్ధశ

- రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిచేస్తాం - యం.పి.విజయసాయిరెడ్డి

గాజువాక: రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ పూర్తిగా అమలు చేస్తామని తెలిపారు. శనివారం పెదగంట్యాడ అయ్యన్నపాలెం కోరాడ గ్రామంలో ప్రగతి భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రగతి భారత్ ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవం సంధర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు విజసాయిరెడ్డి, పర్యాటకశాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవీయంసీ కమీషనర్ సృజనలు పాల్గొని మాట్లాడారు. గాజువాక ఎమ్మెల్యేనాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముందుగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గాజువాక సమస్యలను విన్నవించారు. ప్రధానంగా స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్య, భూసమస్య, కాలుష్యంపై తదితర ముఖ్యసమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలని కోరారు. అనంతరం రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ప్రగతి భారత్ ఫౌండేషన్ కేవలం సేవా దృక్పదంతో ఏర్పాటు చేసామని తెలిపారు. కరోన కష్టకాలంలో కూడా అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. పచ్చదనం , కాలుష్య నివారణకోసం మొక్కలను రాష్ట్రం మొత్తంమీద అన్ని ప్రాంతాలలో నాటుతున్నట్లు తెలిపారు. దీంట్లో భాగంగా కొన్ని పార్కులను ఆధునీకరించి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు ప్రగతి భారత్ ఫౌండేషన్ ద్వారా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాక లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ముఖ్యంగా విశాఖ నిర్వాసితుల సమస్య, అలాగే గంగవరం పోర్టు కాలుష్యం పరిష్కారానికి చొరవ చూపుతామని అన్నారు. విశాఖలో రాజధాని ఏర్పాటుతో మహర్ధశ పట్టనున్నదని అన్నారు. విశాఖకు అంతర్జాతీయ ఖ్యాతి వస్తుందని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి జగన్ అనేక విధాలుగా ఆహ్వానిషలు పనిచేస్తున్నారని తెలిపారు. భూములు ఎవ్వరూ అమ్ముకోవద్దని, భూములు విలువ పెరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం గాజువాక వైకాపా శ్రేణులు విజయసాయిరెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎమ్మెల్యే ఉదయభాను, సి.యం.ఆర్ అధినేత మావూరి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, వైకాపా నాయకులు దేవన్‌రెడ్డి, వంశీరెడ్డి, ట్రస్టు డైరెక్టర్లు ఇందుకూరి అప్పలరాజు, జాస్తి మల్లికార్జునరావు, ఉమేష్ వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఏషియన్ పెయింట్స్ లో అప్రెంటిషిప్ కొరకు
ప్రశాంతి కళాశాలలో రాత పరీక్ష

అచ్యుతాపురం : ఏషియన్ పెయింట్స్ లో అప్రెంటిషిప్ కొరకు స్థానిక ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాలలో రాత పరీక్ష ఈ నెల 4 తేదీన (బుధవారం) రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రశాంతి విద్యా సంస్థల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల పరిసర ప్రాంతాలలో 2019 లో ఐటిఐలో ఫిట్టర్, ఎలక్ట్రీషన్ చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 95539 94510 కు సంప్రదించాలన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఏ భూములు ఆక్రమణలకు పాల్పడిన
వారిపై కఠిన చర్యలు
విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు

వి.ఎం.ఆర్.డి.ఏ : : కుర్మన్నపాలెం సర్వే నెంబర్ 15/పి, 16/పి, 20/పి టౌన్ సెంటర్ ఫేస్ - 1 లో ఉన్న వుడా లేఔట్ లో ఎల్‌పి నెం.5/2000 ప్రకారం వుడా వారు అభివృద్ధి పరిచిన లేఔట్ లో ఫ్యూచర్ పర్పస్ కోసం కేటాయించిన 1.05 ఎకరములు ఆక్రమణకు గురవుతున్నదని వచ్చిన ఫిర్యాదు పైన క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన డిప్యూటీ కలెక్టర్ మరియు ఎస్టేట్ అధికారి ఎస్ వి లక్ష్మణమూర్తి భూ ఆక్రమణలుకు పాల్పడితే ఎవ్వరినైనను ఉపేక్షించేది లేదని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వరరావు ఐఎఎస్; హెచ్చరించారు. ఇటీవల కాలంలో ఆక్రమణ ఫిర్యాదులు ఎక్కువగా నమోదు అవుతున్న తరుణంలో డిప్యూటీ కలెక్టర్ మరియు ఎస్టేట్ అధికారి వారు స్పందిస్తూ వి.ఎం.ఆర్.డి.ఏ సంస్థకు సంబంధించిన భూములపై ఎవ్వరైనా భూ అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనను చట్టపరమైన కేసులు పెట్టి తగు చర్యలు తెసుకోనబడునని హెచ్చరించారు.

శ్రీశ్రీ శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారికి
లక్ష తులసి పూజ

భీమునిపట్నం : భీమిలి తగరపువలస రోడ్ లో ఉన్న శ్రీశ్రీ శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో జరుగుతున్నా బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగవ రోజు శనివారం స్వామి వారికీ లక్ష తులసి పూజ నిర్వహించారు

ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి మరియు ట్రస్ట్ వి.తాతాజీ మరియు ఆలయ ప్రధాన అర్చకులు పురాణం శేషాచార్యులు, విష్ణు, సింహాచల దేవ స్థాన అర్చకులు అనంతాచార్యులు వారి బృందం వారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం నిర్వహించారు.

బూడి చొరవతో
తీరనున్న రహదారి కష్టాలు

దేవరాపల్లి : శారదానది పై నిర్మించిన వంతెన అసంపూర్తిగా నిలిచిపోవడంతో సుమారు 200 గిరిజన గ్రామాల ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. వంతెనపై నుంచి రాకపోకలు పునరుద్ధారణపై ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం వంతెనకు ఇరువైపులా జరుగుతున్న ఎప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.

ఆయన వెంట మాజీ ఎంపీపీ తిరుపతి భాస్కర్ రావు, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ వరద రెడ్డి సింహాచలం నాయుడు, కర్రి సత్యం తదితరులు పాల్గొన్నారు.

బంగారమ్మపేట గ్రామంలో వైద్యపరీక్షలు

అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతీ బంగారం పేట గ్రామంలో శనివారం నాడు కరోనా పరీక్షలకు గ్రామస్తులు స్వచ్ఛం దంగా వచ్చి పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత కాశీపట్నం పి.హెచ్.సి ఎఎన్ఎం జన్ని సింహాచలం, సచివాలయం ఎఎన్ఎం అంటి పర్తి ఎరుకలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వనదుర్గమ్మవారి ఆలయంలో
ఘనంగా ప్రత్యంగిరా హోమం

అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్య నారాయణ స్వామివారి సన్నిధిలో పౌర్ణమి సందర్భంగా క్షేత్ర రక్షకురాలైన వనదుర్గమ్మవారి ఆలయంలో శనివారం ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు. దుష్ట శక్తులను రక్షించేది, శత్రువుల బాధల నుండి రక్షణ కొరకు సకల కార్యముల యందు విజయం చేకూర్చడానికి నిర్వహించే ప్రత్యంగిరా దేవతా హోమాన్ని లోక శ్రేయస్సు కొరకు,సర్వజనహితం కొరకు దేవస్థానం వారు ఘనంగా ప్రత్యంగిరా హోమం నిర్వహించారు.ముందుగా విఘ్నే శ్వరుని పూజ చేసి ప్రత్యంగిరా దేవతా వేద మంత్రాలను పారాయణము చేస్తూ హోమాన్ని చేసారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాలు నడుమ సుగంధ భరిత ద్రవ్యాలను షోడ శోపచార పూజలు చేసి మహా పూర్ణహుతి సమర్పించారు. ఈ కార్యక్రమాలను పురోహితులు చెళ్ళపిళ్ళ.ప్రసాద్ శర్మ, కొంపెల్ల మూర్తి, కూచిబొట్ల ప్రసాద్,చిట్టెం నగేష్ ,చిట్టెం వాసు, మరియు వేద పండితులు, వైదిక బృందం ఆద్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో....

ఈవో వి.త్రినాధరావు,ఏసి రమేష్ బాబు,ఏఈవో కర్ర.శ్రీనివాస్, సూపరిం టెండెంట్ లక్ష్మణ స్వామి, డిఇ పర్వత.గుర్రాజు మరియు దేవస్థానం అధికారులు,సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్
జీవిఎంసి స్వాధీనం చేసుకోవాలి : మారోజు శ్రీనివాస్

విశాఖపట్నం : విశ్వ బ్రాహ్మణులు సంక్షేమం కోసం వైఎస్ ప్రభుత్వం టౌన్ హాల్ వద్ద నిర్మించిన విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ అభివృద్ధి సంఘం ను జీవిఎంసి వారు స్వాధీనం చేసుకుని అందరికీ న్యాయం చేయాలని విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు మారోజు శ్రీనివాస్ కోరారు. ఆశీల్ మెట్ట వద్ద సిబిఎం కాంపౌండ్ లో ఉన్న కార్యాలయం లో మారోజు శ్రీనివాస్ మాట్లాడుతూ 2010లో వైఎస్ ప్రభుత్వం విశ్వ బ్రాహ్మణ సంఘం అభివృద్ధి కి టౌన్ హాల్ వద్ద విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం సుమారు ఐదు వందల గజాలు లో నిర్మించి ఇచ్చారు అన్నారు. దానికి ఒక పదిమంది వ్యక్తులు సంఘం గా ఏర్పడి ఆ భవనం ను ఒకే అడ్రస్ తో రిజిస్ట్రేషన్ చేయించి తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఈ భవనం లో శుభ కార్యాలకు రూ.5 వేలు వరకు వసూలు చేస్తున్నారు. ఇన్నేళ్ల గా సుమారు రూ.25 లక్షలు పైగా నిర్వాహకులు వసూలు చేశారని తమ వద్ద ఆధారాలు ఉన్నాయి అన్నారు. వీరు వల్ల విశ్వ బ్రాహ్మణులు కు ఎటువంటి మేలు జరగటం లేదు అన్నారు. పైగా సంఘం పేరుతో కమ్యునిటీ హాల్ ఆదాయం తినేస్తూ ఉన్నారన్నారు.

ఈ అన్యాయం పై తాము కోర్టును ఆశ్రయిస్తున్నాం అన్నారు. ఈ కమ్యూనిటీ హాల్ ను జీవిఎంసి వారు స్వాధీనం చేసుకుని మెయింటైన్ చేయాలి అని కోరుతున్నామన్నారు. దీని వల్ల జీవిఎంసికి ఆదాయం వస్తుంది అని, విశ్వ బ్రాహ్మణులు కు న్యాయం జరుగుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో కొసనా విశ్వేశ్వర రావు, కర్రి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీమంత్రి నిమ్మకాయల చినరాజప్పను గుంటూరు జైలు భరో కార్యక్రమానికి

హాజరు కాకుండా అడ్డుకోన్న పోలీసులు

పెద్దాపురం : అమరావతి ఉద్యమంలో భాగంగా ప్రజా స్వామ్య పద్ధతిలో నిరసన తెలియ జేస్తున్నా రైతులను పోలీసులు అరెస్టు చేసి బేడీలు వేసి కోర్టుకు హాజరు పరిచిన నేపథ్యంలో అన్నదాతకు బేడీలు వేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ గుంటూరు జైలు భరో కార్య క్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర పార్టీ కార్యాలయం ఆదేశాసించింది. ఈ సందర్భంగా అమరావతి రైతులకు సంఘీభావం తెలియజేయ జానికి జైలు భరో కార్య క్రమానికి బయలుదేరిన రాజప్పను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలను అర్ధరాత్రి నుంచే పోలీసులు హౌస్ అరెస్ట్ లు చేసే తీరు పట్లకార్యకర్తలు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెదేపా నాయకుల అరెస్ట్ లతో అమరావతి ఉద్య మాన్ని ఆపలేరన్న నిమ్మకాయల చినరాజప్ప. వైసీపీ అవలంభిస్తున్న అప్రజాస్వామిక విధానాలు టీడీపీ నేతల హౌస్ అరెస్ట్ లను రాజప్ప తీవ్రంగా ఖండించారు. రాజధాని కోసం వేలాది కుటుంబాలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, మహిళలు పోరాటం చేస్తున్నా పట్టింపు లేనట్టుప్రభుత్వం ప్రవర్తిం చటం దారుణం అన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

నవంబర్ 2 నుంచి పాఠశాలలు ప్రారంభం

- దేవరాపల్లి విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు
- రూ. 4 కోట్ల 35 లక్షలతో నాడు-నేడు పనులు

దేవరాపల్లి : మండలంలోని 21 పాఠశాలలో నాడు - నేడు పనులు 95 శాతం పూర్తి అయ్యాయని మండల విద్యాశాఖ అధికారి సి హెచ్. రవీంద్రబాబు అన్నారు. స్థానిక విలేకర్లతో శనివారం ఆయన మాట్లాడారు. నవంబర్ 2 నుంచి ప్రారంభమైన పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తప్పనిసరిగా కోవిద్ -19 టెస్ట్ చేయించుకోవాలన్నారు. ఆ కోవిద్ -19 రిపోర్ట్ ను తప్పనిసరిగా ఎంఈఓ కార్యా లయానికి అందజేయాలన్నారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్స్, జగనన్న గోరుముద్ద వంటకాల సిబ్బంది కూడా ఈ కోవిద్ - 19 టెస్ట్ లు చేసు కోవాలన్నారు. నవంబర్ 2న ప్రారంభమైన పాఠశాలలో 9, 10వ తరగతి పిల్లలకు పాఠశాల నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో 10వ తరగతి పిల్లలు రోజు తప్పక పాఠశాలకు హాజరు కావాలని 9 వ తరగతి విద్యార్థిని విద్యార్థులు రోజు తప్పించి రోజు పాఠశాలకు హాజరు కావాలన్నారు. అలాగే నవంబర్ 23 నుంచి 6 7, 8 తరగతులకు పాఠశాల నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 14 నుంచి 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు పాఠశాలలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన విషయాలన్నీ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం కరోనా వైరస్ జాగ్రత్తలు పాటిస్తూ ఉపాధ్యాయులు బోధన చేయాలన్నారు.

సదరం తనిఖీలు పునఃప్రారంభం

భీమునిపట్నం : కోవిడ్-19 వ్యాప్తి నియంత్రణ చర్యలలో భాగంగా నిలిపిన 'సదరం' తనిఖీలు మరలా నవంబర్ 3నుంచి పునః ప్రారంభం అవుతున్నట్లు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. దిద్దే సిద్ధార్థ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదరం దృవపత్రాలు అవసరమైన దివ్యాంగులు ఆదివారం ఉదయం 10గంటల నుండి మీసేవా కేంద్రం లేదా గ్రామ/ వార్డు సచివాలయంలో ముందుగా స్లాట్ బుక్ చేసుకోవాలనీ చెప్పారు. భీమిలి నియోజకవర్గం నకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సదరం తనిఖీలు నిర్ధేశించిన రోజులలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కోవిడ్-19దృష్ట్యా జనం గుమిగూడటాన్ని నివారిం చేందుకు ప్రతీ దివ్యాంగునికి ఒక నిర్దిష్ట సమయం కేటాయించబడిందని అన్నారు.

వారికి కేటాయించిన సమయానికి మాత్రమే మాస్కులు ధరించి భౌతిక దూరం పాటించి ఆసుపత్రికి హాజరు కావలెననీ చెప్పారు.

అంతే కాకుండా దివ్యాంగునితో ఒక సహాయకుడు మాత్రమే అనుమతించ బడునని ఆయన అన్నారు.

సచివాలయ సిబ్బంది అవినీతి రహిత పాలన అందించాలి

విశాఖపట్నం : విజిలన్స్ అవినీతి నిరోధక వారోత్సవాల్లో భాగంగా అవినీతి నిరోధక శాఖ పిలుపుమేరకు జివిఎంసి పరిధిలోని వివిధ సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించుటకు శిక్షణా కార్యక్రమము అవినీతి నిరోధక శాఖ అదనపు సూపెరింటెండెంట్ ఆఫ్ పోలిస్ షకీలాభాను సదస్సు నిర్వహించారు. శనివారం ఆమె జివిఎంసి సమావేశ మందిరంలో మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది బాధ్యతలు మేరకు సక్రమంగా విధులు నిర్వహించాలని, ఎటువంటి అవినీతికి పాల్పడకూడదని, అవినీతికి దూరంగా ఉండాలని అవినీతికి పాల్పడితే మీ భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. జివిఎంసి అదనపు కమిషనర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలూ కలుగకుండా నియమ నిబందనలకు అనుగుణంగా మున్సిపల్ సేవలు అందించాలన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందిచే అవినీతి నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆశాజ్యోతి, డి.సి.(ఆర్) ఫణిరాం, సచివాలయ కార్యదర్శులు, జివిఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుక

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లిలో శనివారం ఏఐటీయూసీ వందేళ్లు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక ఆర్ టి సి కాంప్లెక్స్ ఆవరణంలో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శులు రొప్పల రాజు, రాయి సింహాద్రప్పడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 140 కోట్లను కార్మికుల సంక్షేమ నిధికి జమ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జైభీమ్ భవన కార్మిక సంఘ అధ్యక్షులు కాటపల్లి సన్యాసి రావు, పోటీల అచ్చిబాబు, చంటి, నాగ భూషణం, సన్నిబాబు, రిక్షా కార్మిక సంఘం అధ్యక్షులు సిమ్మ గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి జనసేన ఆసరా

దేవరాపల్లి : ఇటీవల బ్రెయిన్లో నరాలు చిట్లి మెదడు ఆపరేషన్ చేయించుకున్న బయలపూడి గ్రామానికి చెందిన పట్నాల అప్పలరాజుకు మాడుగుల జనసేన పార్టీ తరపున జనసైనికుల సహకారంతో 30 వేల రూపాయలు నగదుతో పాటు నెల రోజులకు సరిపడా నిత్యవసర వస్తువులు అందించి ఆయన కుటుంబానికి ఆసరాగా నిలిచారు. వీరిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, శ్రీరామ్, సంతోష్, బలరాం, మధు, మౌలాలి తో పాటు పలువురు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

ప్లోటింగ్ క్రాఫ్ట్ విభాగం అధికారి సతీష్ సేవలు అభినందనీయం

- పోర్టు ట్రస్టు చైర్మన్ రామ్మోహన్‌రావు

గాజువాక: అంకితభావంతో విధులు నిర్వహించి తోటి అధికారులకు, కార్మికులకు మార్గదర్శకుడిగా నిలిచి పోర్టు ఉన్నతికి పాటు పడిన ప్లోటింగ్ క్రాఫ్ట్ విభాగం అధికారి సీనియర్ మెరైన ఇంజినీర్ బి.వి.యస్.సతీష్ అందించిన సేవలు అభినందనీయమని విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్ రామ్మోహన్‌రావు అన్నారు. పోర్టు ప్లోటింగ్ క్రాఫ్ట్ విభాగంలో మెరైన్ ఇంజినీర్‌గా విధులు నిర్వహించిన బి.వి.యస్.సతీష్, ఫస్ట్ క్లాస్ డ్రైవర్ ఈటి సత్యరావులు శనివారం పదవీ విరమణ చేసారు. ఈ సంధర్భంగా విశాఖ పోర్టు ట్రస్టు ప్లోటింగ్ క్రాఫ్ట్ విభాగంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్ రామ్మోహన్‌రావు పాల్గొని పదవీ విరమణ చేసిన ప్లోటింగ్ క్రాఫ్ట్ విభాగం అధికారి సీనియర్ మెరైన ఇంజినీర్ బి.వి.యస్.సతీష్ ని ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి పూలమాలలు వేసి, పష్పగుచ్ఛానిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ విధినిర్వాహణలో చాకచక్యంగా వ్యవహరిస్తు పోర్టు ట్రస్టుకు సేవలను అందించిన సతీష్ అభినందనీయుడని అన్నారు. ఏపని నిర్వహించిన అది చాలెంజ్‌గా తీసుకొని అనుసమయం కంటే ముందుగానే పూర్తి చేసిన ఘనత సతీష్‌కు దక్కుతుందని అన్నారు. సతీష్ సేవలను కొనియాడారు.

సతీష్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తోటి కార్మికులకు సూచించారు. డి.యస్. ఆర్.కె.పి చౌదరి మాట్లాడుతూ విధినిర్వాహణకు ప్రాధాన్యతనిస్తూ , ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు నడుచుకుంటూ, తోటి కార్మికుల పట్ల గౌరవంగా ఉంటు, స్నేహపూర్వకంగా మెలుగుతూ అందరి హృదయాలను దోచుకున్న మంచి మనిషి సతీష్ అని కొనియాడారు. తన శేషజీవితం అనందమయంగా ఉండాలని పలువురు కోరారు.

ఈ కార్యక్రమంలో మెరైన్ ఇంజినీర్స్ జగదీష్, ప్రసాదరావు, రాజు, ఫోర్‌మెన్ రఘు, చార్జ్‌మెన్ వేణు, కనకరాజు, శంకర్, అప్పలరాజు, గోవింద్, కార్మిక నాయకులు ఆర్.ఆర్.బాబు, సురేష్, రవి, శంకర్, శేఖర్, హనుమంతరావు, కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దచెరువు వద్ద రైతులు రిలే నిరహరదీక్ష

రిలే నిరాహార దీక్షకు రైతులు వద్ద నుండి విశేష స్పందన

పరవాడ : పరవాడ మండలములో గల జవహర్ లాల్ నెహ్రూ పార్మరసాయాన వ్యర్ధాలు పరవాడ ఊరుచెరువులో కలవడము వలన బారీ మొత్తంలో చేపలు మృతిచెందిన విషయం అందరికీ తెలిసిందే. ఫార్మాసిటీ వ్యర్ధాలు మరియు విష రసాయ నాలు కలిసిన నీరుని కాలువ ద్వారా అక్రమంగా, అన్యా యంగా, దొంగతనంగా పరవాడ ఊరచెరువు, కోనాం చెరువు మరియు సన్యాసి చెరువులు లోకి విడుదల చేయడం వలన చెరువులలో ఉన్న మొత్తం నీరు కలుషితం కాగా పెద్దచెరువులో ఉన్న చేపలు మొత్తం చనిపోయాయి. దీని వలన పరవాడ గ్రామ ప్రజలందరూ తీవ్ర భయాందోళనలకు గురికాగా చేపలు వేసిన ఆయకట్టురైతులు తీవ్ర నష్టాల బారిన పడ్డారు. ఈ విషపూరితమైన వ్యర్థ రసాయన కాలుష్యజలాలు చేరువులనుండి కళింగల ద్వారా పంట భూములలోకి కూడా రావడం వలన వ్యవసాయం చేసే రైతులు మరియు పశువులు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. దీనివలన అనేక రకాలైన చర్మ వ్యాధులు, క్యాన్సర్లు,అబార్షన్ లు,కిడ్నీ వ్యాధుల బారినపడి పరవాడ గ్రామ ప్రజలు అనేక ప్రాణాంతక వ్యాధులతో ఎంతో కాలంగా ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు.. ఎంతోకాలంగా వెంటాడుతున్న ఈ సమస్య పరిష్కారం కోసం ఆయకట్టు రైతులు అందరూ ఏకమై పెద్ద చెరువు గట్టుపై శనివారము రిలే నిరాహార దీక్షలు చేపట్టినారు. ఈ రిలే నిరాహార దీక్షలలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పైల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సమస్యను స్థానిక శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ దృష్టికి తీసుకువెళ్లామని, శాసనసభ్యులు వైఎస్సార్ కాంగ్రెస్ ఉత్తరాంధ్ర పార్టీ ఇంచార్జీ ,రాజ్యసభ సభ్యులు అయిన వేణుంబాక విజయసాయిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన 06.11.2020 శుక్రవారం నాడు పరవాడ గ్రామంలో పర్యటించి ఆయకట్టు రైతులను కలిసి వారి సమస్యలను తెలుసుకునటకు విచ్చేయుచున్నారని ఆయకట్టుదారులు కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు సిరిపురపు అప్పలనాయుడు, అర్ ఇసిఅయస్ మాజీ ఛైర్మన్ చల్లా కనకారావు, అగ్రిగోల్డ్ బాధితుల బాసట కమిటీ కన్వీనర్ మరియు పిఎమ్ సి ఛైర్మన్ పైల హరీష్, పెద్ద చెరువు ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షులు పైల రామచంద్రరావు, ఊర చెరువు ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షులు చుక్క సన్యాసిరావు, టీడీపీ నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, వైసిపి నాయకులు బండారు రామారావు, ఆర్ ఆర్ నాయుడు, చీపురుపల్లి సన్యాసిరావు, వర్రి హరి, పైల నాయుడు, చుక్క అప్పలనాయుడు పాల్గొని ఆయాకట్టుదారులు కు ,రైతులకు సంఘీభావం తెలియ చేసి రైతుల దీక్షకు తమ వంతు మద్దతు ప్రకటించారు.

విధినిర్వహణలో అంకితభావంతో పని చేసిన వ్యక్తి శంకర్రావు

- గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు

కాళ్ల శంకర్రావు దంపతులను సత్కరిస్తున్న కార్మిక యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, అధికారులు, తోటి కార్మికులు

చోడవరం : గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో గత 40 ఏళ్ల నుండి పనిచేస్తూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి కాళ్ల శంకర్ రావు అని గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ (గుర్తింపు) యూనియన్ అధ్యక్షా, కార్య దర్శులు రాయి సూరిబాబు, శరగడం రామునాయుడు అన్నారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ లో పనిచేస్తూ మంచి గుర్తింపు పొందిన కార్మికుడు కాళ్ల శంకర్రావు పదవీ విరమణ కార్యక్రమం శనివారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా శంకర్రావు, సత్యవతి దంపతులను, అలాగే అతనితోపాటు పదవి విరమణ పొందిన వి కళ్యాణం ఫ్యాక్టరీ ఎండి సన్యాసిరావు, ఇతర ఉన్నతాధికారులు ఫ్యాక్టరీ కార్మిక యూనియన్ నాయకులు, కార్మికులు అతన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా షుగర్ ఫ్యాక్టరీ కి అతను చేసిన సేవలను కొని యాడారు.

ఈ కార్యక్రమంలో కార్మిక యూనియన్ నాయకులు తో పాటు గజపతినగరం మాజీ సర్పంచులు కని శెట్టి రాము నాయుడు, మల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 100 సంవత్సరాల శతాబ్ధి ఉత్సవాలు

ఘనంగా జెండా ఆవిష్కరణ

పెద్దాపురం : ఏఐటీయూసీ 100 సంవత్సరాల శతాబ్ధి ఉత్సవాలు ఘనంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగింది అనంతరం కామ్రేడ్స్ స్వీట్స్ పంపిణీ చేసి కార్యక్రమం ముగియనున్నది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కార్మికులకు శతాబ్ధి శుభాకాంక్షలు తెలుపుతూ జట్టు వర్కర్స్ యూనియన్ పెద్దాపురం ఏఐటీయూసీ శత వార్షికోత్సవాలను స్థానిక వినాయకుడి గుడి ప్రక్కన ఉన్న జుట్లు వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. జట్లు వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు యాకా రామకృష్ణ ఆధ్వర్యంలో యూనియన్ సీనియర్ నాయకుడు ముమ్మన సత్యనారాయణ ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన ఏఐటియుసి కార్మిక, కష్టజీవుల, అనగారిన వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం గత శతాబ్ద కాలంగా అవిశ్రాంత పోరాటం సాగిస్తోంది అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడి, కార్మికుల హక్కులను పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బోనం సోమేశ్వర రావు, బొట్టా త్రిమూర్తులు, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో

సర్ధార్ వల్లభభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర ఆధ్వర్యంలో సర్ధార్ వల్లభభాయ్ పటేల్ గారి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వాల్తేర్ క్లబ్ ఎదురుగా ఉన్న సర్ధార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎం.రవీంద్ర మాట్లాడుతూ ఉక్కు మనిషి సర్ధార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రజలందరి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిపోయే వ్యక్తి అని కొనియాడారు. సర్ధార్ వల్లభ్ భాయ్ పటేల్ గారు తన చాణక్య నీతితో 562 సంస్థానాలను విలీనం చేసి భారతదేశాన్ని ఒకటిగా చేసారు అన్నారు. కానీ ఒకే ఒక సంస్థానం విలీనం విషయంలో అప్పటి ప్రధాని నెహ్రూ గారి జోక్యం వలన ఇప్పటికి కూడా కాశ్మీర్ ప్రాంతం రావణకాష్టంలా కాలుతూ దేశానికి పెను భారంగా ఉందని గుర్తు చేసారు. మన దేశానికి స్వాతంత్ర్యం రావడమనేది ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితం అని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో చంద్రశేఖర్ ఆజాద్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, మౌలానా ఆజాద్ లాంటి అమరవీరులు త్యాగ ఫలాన్ని చిన్నదిగా చూపించి, స్వాతంత్ర్యం తరువాత ఏర్పడిన ప్రభుత్వాలు ఒక కుటుంబాన్ని మాత్రమే ప్రచారం చేస్తూ దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలు అన్నిటికి ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తుల పేర్లను మాత్రమే పెట్టడం జరిగింది అని అన్నారు. ఈ సంప్రదాయాన్ని సరిదిద్దే క్రమంలో మోడీ గారు ప్రధానమంత్రి అయిన వెంటనే గాంధీజీ జన్మదినమైన అక్టోబర్ 2 ను స్వచ్ఛత దివస్ గాను, దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినమైన సెప్టెంబర్ 25 ను అంత్యోదయ దివస్ గాను, సర్ధార్ వల్లభ్ భాయ్ జన్మదినమైన అక్టోబర్ 31 ను రాష్ట్రీయ ఐక్యత దివస్ గాను పాటిస్తూ ప్రపంచంలోనే అతి ఎత్తైన సర్ధార్ వల్లభ్ భాయ్ భవ్య విగ్రహాన్ని నిర్మించి, ఆ విగ్రహాన్ని ప్రధాన మంత్రి స్వయంగా ఆవిష్కరించడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టారు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహిం చారు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించారు అని తెలిపారు. అనేక సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడానికి కృషి చేసి అందుకు సహకరించని వారి మీద మిలటరీ చర్యలకు కూడా వెనుకాడకుండా ఈనాటి భౌగోళిక భారత దేశం ఏర్పడటానికి ముఖ్య కారకులయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుజరాత్ లో ఏర్పాటు చేసిన 182 మీటర్ల ఎత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్ర మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుద్ధ లక్ష్మీనారాయణ, దామోదర్ యాదవ్, లలిత దిలీప్ వర్మ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం రవాణాపై

ఉక్కుపాదం

కంచరపాలెం : అక్రమ మద్యం రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ఎక్సయిజ్ డిప్యూటీ కమిషనర్ కే .హేమంత్ నాగరాజు స్పష్టం చేసారు. ఈమేరకు మాధవధార డి.సి. కార్యలయంలో శనివారం ఉదయం బాద్యతలు స్వీకరించిన ఆయన మీడియాతో మాట్లడుతూ ప్రభుత్వ పాలసీ కి అణుగుణంగా సిబ్బందిని సహకారంతో ఎక్సాయిజ్ పాలసీ కి అణుగుణంగా కి విదులు నిర్వహిస్తామని పెర్కొన్నారు. అదేవిదంగా మాదకద్రవ్యాలు , గంజాయి రవాణా, ఇతర రాష్ట్రల నుండి మద్యం సరపరపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని , నిబందనలు విరుద్ధంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

2007 గ్రూప్ -1 బ్యాచ్ కు చెందిన ఆయన నగరా కర్నూల్ ఎక్సైజ్ సూపర్ నెంట్ గా బాద్యతలు స్వీకరించిన ఆయన అనంతరం రాష్ట్ర విభజన తరువాత రాజమండ్రి , గజువాక , కర్నూలు , విజయవాడ , ఈస్ట్ గోదావరి నుండి ఎక్సైజ్ కమిషనర్ గా పదోన్నతి పొంది చిత్తూరు లో విదులు నిర్వహించారు . అనంతరం పదోన్నతిపై విశాఖ జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ గా బాద్యతలు స్వికరించారు.

ఈ మేరకు కార్యాలయానికి చేరుకున్న ఆయన సిబ్బందితో సమిక్ష సమావేశం నిర్వహించారు.

నేడు చేప....రేపు పాప...

- ఫార్మావ్యర్ధాలు కారణంగా చెరువులో నీరు కలుషితం
- పెద్దచెరవు అయకట్టు రంఘం ప్రెసిడెంట్ రామచంద్రరావు

పరవాడ : జవహర్ లాల్ నెహ్రూ పార్మసిటికి అమడ దూరంలోగల పరవాడ పెద్ద చెరువులో పార్మా వ్యర్ధాలు కారణంగా నీరు కలుషితమై చెరువులో గల చేపలు అదికమొత్తంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఫార్మా పరిశ్రమల యాజమాన్యం నిర్వాకం వలన ఊరచెరువులో నీరు కలుషితమైపోయింది పెద్దచెరవు అయకట్టుదారుల సంఘం ప్రెసిడెంట్ పైల రామ చంద్రరావు ద్వజమెత్తారు. దీనికి నిలువెత్తు నిదర్శనము చెరవులో పడిఉన్న చేపలే నిదర్శనము అని అన్నారు,ఇవాళ చేపలు చనిపోయాయి రేపు ప్రజలు ప్రాణాలుకు హనికలగదు అని ఏంటీ నమ్మకము దీనికి ఎవరు బాద్యలు అని అన్నారు.పెద్ద చెరవులో వ్యర్ధాలు చేరడముతో నీటిపై జిడ్డు తేటలా తేలియాడుతుంది అయితే యాజమాన్యాల నిర్లక్ష్య వైఖరిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేశారు.

కల్వర్టులో పూడికతీతలు

గొలుగొండ : గొలుగొండ మండలం గుండుపాల గ్రామంలో భారీ వర్షాలకు మెయిన్ రోడ్డు వద్ద ఉన్న కల్వర్టు పూడుకుపోయి ఎస్సీ కాలనీ నందు నీరు నిలిచి పోయి దుర్వాసన రావడంతో వెంటనే కార్యదర్శి నాగేంద్ర కుమార్ స్పందించి స్థానిక నాయకులు సహకారంతో ప్రత్యేకంగా పారిశుధ్య కార్మికులను పిలిపించి కల్వర్టు కింద ఉన్న పూడికను 10 రోజులుగా తొలగిస్తున్నారు. దీంతో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

జగనన్న ఆశయసాధనకు కృషి చేయండి

- కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పద్మావతికి పలువురు ప్రజా ప్రతినిధులు సూచన

మద్దిలపాలెం: ఆంధ్రప్రదేశ్ కాళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమించబడిన బెందాళం పద్మావతిబాలకృష్ణ నగరానికి విచ్చేసిన పలువురు మంత్రులు, పార్టీ ముఖ్య నాయకులతో భేటీ అయ్యారు. రాష్ట్ర హోం మంత్రి మేకతోటి సుచరిత ని, శాసనసభాపతి తమ్మినేని సీతారాం ను, బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ని, అరుకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి ని, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ను, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది. తిరిగి వారు కూడా తనకు శుభాభినందనలు తెలియజేస్తూ జగనన్న ఆశయ సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారని పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ ను విశాఖపట్నంలో పర్యటిస్తున్న సందర్భంగా వైఎస్సార్సీపీ స్టేట్ బీసీ విభాగం సెక్రటరీ బేవారా మహేష్ కలిసి బీసీల అభ్యున్నతికి మరింతగా కృషి చేయాలని కోరడం జరిగింది.

స్కూల్ బస్సులు మరియు ఆటోలలో

కోవిడ్ నిబంధనలను పాటించని వారిపై కఠిన చర్యలు

విశాఖపట్నం : మాధవధార, ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో స్కూలు మరియు ప్రవేటు బస్సుల యజమానులతో మరియు ఆటో మరియు ట్యాక్సి అసోషియేషన్ వారితో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో ఉప రవాణా కమిషనర్, రాజ రత్నం మాట్లాడుతూ ప్రభుత్వం నవంబర్ 2 వ తేదీ నుండి స్కూలు భౌతికంగా 8 వ తరగతి నుండి 10 వ తరగతి మరియు ఆ పై తరగతులను ప్రారంభిచుటకు ఆదేశాలను జారీ చేయడం జరిగింది. అయితే విధ్యార్ధులను స్కులకు తీసుకు వెళ్ళేటప్పుడు ప్రతి ఒక్కరు కోవిడ్ నిబంధనలను తప్పక పాటించాలని, మాస్కు లేకుండా వాహనములోనికి అనుమతించరాదని, వాహనము ఎక్కే ప్రతి వారు కూడా విధిగా చేతులు సానిటైజ్ చేసుకోవాలని, అలగే వాహనము ఎక్కేటప్పుడు మరియు దిగేటప్పుడు వరుస క్రమం పాటించాలని మనిషి కి మనిషికి మధ్య 6 అడుగుల దూరం ఉండేలా భౌతిక దూరం పాటించాలని, ప్రతి ఒక్క విధ్యార్ధి లేదా ప్రయాణీకుల రక్షణకు చర్యలు తీసుకోవాలని, వాహనాన్ని ప్రతి ట్రిప్పుకు హైపో క్లోరైడ్ ద్రావణం తో శుభ్రం చేయాలని, వాహనములో 50% ప్రయాణీ కులను మాత్రమే అనుమతించాలని, వాహనములో కోవిడ్ అరికట్టేందుకు చర్యలలో భాగంగా బస్సులలో మరియు ఆటోలలో పోస్టర్లను ప్రదర్శిం చాలని, స్కూల్ యొక్క ప్రిన్సిపాల్ విధ్యార్ధుల యొక్క తల్లి దండ్రులతో సమావేశము ఏర్పాటు చేసి వారికి కోవిడ్ నిబంధనల మీద అవగాహన కల్పించాలని, నవంబర్ 2 వ తేదీ నుండి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కోవిడ్ నిబంధనలను పాటించని వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ జేయడమైనది. కావున అందరూ పైన తెల్పిన విధంగా కోవిడ్ నిబంధనలను పాటించాలని ఉప రవాణా కమీషనర్ తెలియజేశారు.

ఈ కార్యాక్రమంలో ఉప రవాణా కమిషనర్ రాజ రత్నం, ఆర్.టి.ఓ ఆర్.సి.ఎచ్. శ్రీనివాస్‌రావు, ఆర్.టి.ఓ కె.వి.ప్రకాష్‌రావు ౧ పాల్గొన్నారు.

రిటైర్మెంట్ అయిన 1431ల మంది

కార్మికులకు అప్లికేషన్లు

భీమునిపట్నం : జూట్ మిల్ యాజమాన్యం ఇప్పటివరకూ1618 మంది కి అప్లికేషన్లు వేసారనీ, ఇంతవరకూ1431 మంది కార్మికులు అప్లికేషన్లు తీసుకోవడం జరిగిందనీ, 1417. మంది కార్మికులు తిరిగి సంతకాలు చేసి యాజమాన్యం వారికి అందించడం జరిగిందనీ ఐక్యకార్యాచరణ కమిటీ సభ్యులు దల్లి అప్పలరెడ్డి తెలిపారు.

అనధికార దత్తత వల్ల అనేక సమస్యలు

విశాఖపట్నం : అనధికార దత్తత వల్ల అనేక సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని ప్రయివేటు అర్గనైజేషన్ లో ఆశ్రయం పొందుతున్న పిల్లలను " కార " నిబందనల మేరకు దత్తతనివ్వాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శీత మహలక్ష్మి స్పష్టం చేసారు. ఈమేరకు ఆర్ .అండ్.బి కూడలి ఐ .సి.డి.ఎస్ కార్యలయంలో శనివారం ప్రయివేటు అర్గనైజేషన్ సభ్యులకు పిల్లల దత్తత విషయంపై అవగహన సదస్సు నిర్వహించారు. ఇటివలే అనేక ఘటనలు వెలుగు చూసిన నేపథ్యంలో చిన్నారుల దత్తత విషయంలో కేంద్ర , రాష్ట్రా ప్రభుత్వాలు కొన్ని మార్గ దర్శకాలు ప్రవేశ పెట్టాయని అన్నారు . ఈసందర్భంగా పలు సూచనలు చేసారు . దత్తత పొందలనుకున్న తల్లిదండ్రులు వారి యొక్క పాన్‌కార్డు ద్వారా వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవలని అనంతరం సిద్ధం చేసుకొన్న ధృవపత్రాలను వెబ్ సైట్ నందు వారి యొక్క లాగిన్ ఐ.డి. ద్వారా ముప్పై రోజులలోపు అప్లోడ్ చేసి సదరు దత్తత ఏజన్సీ వారికి%ఎ%గృహ అధ్యయన నివేదిక సమయంలో రూ. 6000/- లు డి.డి. సమర్పించవలని సూచించారు . సదరు దత్తత ఏజన్సీ వారు గృహ అధ్యయన నివేదికను తయారుచేసి వెబ్ సైట్

నందు అప్లోడ్ చేయటం.సదరు అర్జీదారు కోరుకున్న బిడ్డను రిఫర్ చేస్తూ వారి మొబైల్ కు సమాచారం అందుతుంది. ఆ సమాచారం ప్రకారం 48 గంటలలోపు వెబ్ సైట్ నందు లాగిన్ అయ్యి సదరు బిడ్డను నచ్చితే రిజర్వు చేసుకొనవలన్నారు . రిజర్వు చేసుకున్న బిడ్డను ఇరవై రోజులలోపు పోలికలు సరిపోల్చుటకు సదరు దత్తత ఏజెన్సీ దగ్గరకు వెళ్లి బిడ్డ నచ్చినదని ఆమోదం తెలియజేసి రూ. 40,000/డి.డి. సమర్పించి బిడ్డను పొందవచ్చని అన్నారు. బిడ్డను పొందిన వారం రోజులలోపు సదరు దత్తత ఏజెన్సీ వారు దత్తతకు సమర్పించిన ధృవపత్రములన్నింటిని స్థానిక కుటుంబ న్యాయస్థానము నందు సమర్పించి కోర్టు ఉత్తర్వులు ప్రతిని పొందవలని తెలిపారు.

శ్రామిక, పేద ప్రజల హక్కుల కొరకు

పోరాటాలు చేసిన గురుదాస్ గుప్తా

-సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి

ద్వారకానగర్ : ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి,పార్లమెంట్ సభ్యుడు స్వర్గీయ గురుదాస్ దాస్ గుప్తా ప్రథమ వర్ధంతి కార్యక్రమం శనివారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సీపీఐ, ఏఐటీయూసీ సంయుక్త నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గురుదాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గురుదాస్ గుప్తా శ్రామిక వర్గ హక్కులు, పేద ప్రజల హక్కుల పరిరక్షణకు తన చివరి శ్వాస వరకు కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్మిక హక్కులను హరించే విదంగా వ్యవహరిస్తున్న నాటి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా దేశంలోని అన్ని కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి పోరాటం నిర్వహించిన ఘనత గురుదాస్ గుప్తా కు దక్కుతుందని అన్నారు. పెట్టుబడిదారీ వర్గం వేల కోట్ల రూపాయలు వివిధ బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని వాటిని తిరిగి చెల్లించడంలో వైఫల్యం చెందిన వారి వివరాలు బహిర్గతం చేయాలని నాటి పాలకులను ఎంత అడిగిన ఆ వివరాలు బయట పెట్టకపోవడంతో గురుదాస్ దాస్ గుప్తా గారు అందరి వివరాలను బహిర్గతం చేసి పోరాటం నిర్వహించారని గుర్తు చేశారు. అధిక ధరలకు సామాన్య ప్రజానీకం అతల కుతలం అవుతున్నారని ధరల నియంత్రణకు అలుపెరగని పోరాటం నిర్వహించారని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎం పైడిరాజు,సహాయ కార్యదర్శి ఎస్ కె రెహమాన్, నాయకులు బి వెంకట్రావు, మసేన్, రాంబాబు, సత్యంజనేయ,వామన మూర్తి, మన్మధరావు, టి వి రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల తక్షణ పరిష్కారం కొరకై సచివాలయ వ్యవస్థ

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి

రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా గ్రామ, వార్డు, సచివాలయ వ్యవస్థను నెలకొల్పారని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. శనివారం నాడు నగరంలోని కొత్త వెంకోజిపాలెం వార్డు సచివాలయాన్ని తనిఖీ చేసి, సిబ్బంది పని తీరును సమీక్షించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విదంగా ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీరును, ప్రతి 4వేల జనాభాకు సచివాలయాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.అందులో 10మంది వార్డు కార్యదర్శులు వుండి ప్రజల దైనందిన జీవితంలోని వివిద శాఖలకు చెందిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు.

దేశంలోనే ప్రప్రథమంగా మనరాష్ట్రంలోనే ఇటువంటి వ్యవస్థను ప్రారంభిం చామని అన్నారు. క్షేత్ర స్థాయిలో అనుభవాలను విశ్లేషిస్తూ , ఇంకా ఈ వ్యవస్థ మెరుగైన సేవలు అందించే విదంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులందరూ తప్పని సరిగా సచివాలయాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, ఆ మేరకు సచివాలయాలను సందర్శి స్తున్నామని అన్నారు.

కొత్త వెంకోజీ పాలెం సచివాలయం పని తీరు సంతృప్తికరంగా ఉందని, ఈ వార్డులోని 970 కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు ఎంత మందికి అందుతున్నాయి, ఎంతమందికి అందటం లేదు, అందకపోవడానికి కారణాలు ఏమిటో పరిశీలించామని అన్నారు. కోవిడ్ పరీక్షలు , చికిత్స, ఐసోలేషన్ లను సమగ్రంగా సచివాలయ సిబ్బంది ఎప్పటి కప్పుడు తెలుసుకొని రికార్డు చేసి, కోవిడ్ బాధితుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ సచివాలయాలకు ప్రభుత్వ భవనాలను సమకూరుస్తామని, ప్రజలు ఏ సమస్య వచ్చినా సచివాలయాల దృష్టికి తీసుకు వెళ్లాలని అక్కడి సిబ్బంది విద్యావంతులు, అంకిత భావంతో పని చేస్తున్నారని. త్వరిత గతిన మీ సమస్యలను పరిష్కారమవుతాయని తెలిపారు. సచివాలయాలలోని ఖాళీలను భర్తీ చేస్తున్నామని తెలిపారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కాల్ డేటా సెంటర్ లో 400మంది పని చేస్తున్నారని, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై ఎప్పటి కప్పుడు సంబందిత అధికారుల దృష్టికి తీసుకు వెళుతున్నారని తెలిపారు.

తొలుత వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, తలడా గౌతమ్, సచివాలయం విధి నిర్వహణ, సంక్షేమ పథకాలు గురించి మంత్రి కి వివరించారు.ఈ సచివాలయంలో పది మంది సిబ్బంది, 18 మంది వాలంటీర్లు వున్నారని తెలిపారు. వార్డ్ ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ, ఎలమంచిలి .శిరీషా వార్డు పరిధి లో ఉన్న పిల్లలకు అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన వంటి పథకాలు, స్కాలర్షిప్పుల లబ్దిదారులను గుర్తించే ప్రక్రియ గురించి వివరించారు. రోజూ వారి స్కూల్ విజిట్ లో మిడ్ డే మీల్ ప్రోగ్రామ్, స్కూల్ యొక్క శానిటేషన్, కో-కర్రిక్యులర్ మరియు ఎక్స్ట్రా-కర్రిక్యులర్ ఆక్టివిటీస్, మంత్లీ కేలండర్ ప్రకారం స్కూల్ ఆక్టివిటీస్ ని కండక్ట్ చేసే విధానంపై వివరించారు.

ఇవే కాకుండా రోజు సచివాలయం లో ఇంటిగ్రేటెడ్, ఇన్ కమ్, ఫామిలీ మెంబర్ షిప్ సర్టిఫికెట్లు, రైస్ కార్డ్ లు, కరెంటు బిల్స్, స్పందన కార్యక్రమం, గ్రీవెన్స్ రిజిస్ట్రేషన్, మీ-సేవ, నాన్ మీ సేవా వంటి ఆన్ లైన్ సేవల గురించి వివరించారు. వార్డు వెల్ఫేర్ సెక్రటరీ , కొప్పల కృష్ణవేణి వివిధ రకాల ఫించన్ల గురించి వివరించారు. వైస్సార్ చేయూత, పెన్షన్ కానుక, జగనన్న తోడు, వై.ఎస్.ఆర్. ఆసరా, కాపు నేస్తం, వై.ఎస్.ఆర్ భీమా, వాహన మిత్ర, చేదోడు, లబ్దిదారుల రిజిష్టర్లను చూపించి వివరించారు. ఆసరా లో భాగంగా ఋణ మాఫీ, 6-స్టెప్ వాలిడేషన్ ప్రక్రియ ఎలా జరుగుతుందో విపులంగా వివరించారు. వార్డు హెల్త్ సెక్రటరీ, నక్క వరలక్ష్మి కోవిడ్-19 విధులు, గర్భిణీ స్త్రీల, పిల్లల ఆరోగ్యం గురించి తీసుకునే జాగ్రత్తలు, కంటి వెలుగు, విటమి ప్రోగ్రామ్, హెబీ టెస్టులు, ఇంటింటి సర్వే గురించి వివరించారు.

మహిళా సంరక్షణా కార్యదర్శి, పళ్ళ రంజితా మహిళా పోలీసుల విధి నిర్వహణ గురించి, వార్డు సచివాలయ పరిధి లో శాంతి భద్రత ల కు సంబంధించిన అంశాలు, సంఘర్షణ లు, మహిళా సమస్యలు వంటి వాటి పరిష్కారం కోసం ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారో వివరించారు. తప్పిపోయిన మహిళలను, పిల్లలను సంరక్షించడంపై కూడా వివరించారు. వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీ, సుంకర గణేష్ సచివాలయం పరిధిలో పరిశుభ్రత గురించి, తడి చెత్త పొడి చెత్త గురించి, స్వచ్ఛభారత్ గురించి, సీజనల్ వ్యాధుల సర్వే నిర్వహణ గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో జి.వి.ఎం .సి కమిషనర్ జి.సృజన, జోనల్ కమిషనర్ శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయ శాఖ అధనపు కమిషనర్ గీత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అనపర్తి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

- గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ
- జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు

అక్కయ్యపాలెం: తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. సత్తి సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు నగరంలోని నరసింహ నగర్ రైతు బజార్ సమీపంలో గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు వెంకటరెడ్డి(చీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనపర్తి ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకొని కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఉత్తరాంధ్ర జిల్లాలోని శ్రీకాకుళం లో ప్రముఖ దేవాలయాలను సందర్శించారు. అనంతరం విశాఖ చేరుకున్న ఆయనకు గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

ఈ వేడుకలకు ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు హాజరై పూల గుచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వెంకటరెడ్డి (ఎన్) ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ పుట్టినరోజు వేడుకల్లో కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూర్రెడ్డి, సుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, పీలా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వెంకటరెడ్డి (ఎన్) ఏర్పటు చేసిన తెనేటి విందులో పాల్గొన్నారు.

పూరీ ఆలయాన్ని సందర్శించిన స్వామి స్వాత్మానందేంద్ర

- ఒడిశాలో కొనసాగుతున్న యాత్ర
- పపూడియా మఠంలో మండలేశ్వరులతో భేటీ

విశాఖపట్నం : విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర ఒడిశా యాత్ర కొనసాగుతోంది. శనివారం పూరీ పట్టణంలో పర్యటించారు. సూర్యోదయ వేళ పూరీ సముద్ర తీరానికి వెళ్లారు. అక్కడ పుణ్యస్నానం చేసి జపమాచరించారు. శిష్యులకు ఆత్మజ్ఞానాన్ని ప్రబోధిస్తూ అద్వైత సిద్ధాంతంపై అవగాహన కల్పించారు. ఆ తర్వాత పూరీ పట్టణంలోని పపూడియా మఠాన్ని సందర్శించారు. రామానంద సంప్రదాయాన్ని అనుసరిస్తున్న పపూడియా మఠం విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. అక్కడే పలువురు మండలేశ్వర్లు (స్వాములు) స్వాత్మానందేంద్రను కలిసారు. హిందూ ధర్మ ప్రచారంపై చర్చించారు. తెలుగు రాష్ట్రాల్లో హైందవ ధర్మ వ్యాప్తికి జరుగుతున్న కృషిని స్వామి స్వాత్మానందేంద్ర మండలేశ్వరులకు వివరించారు. విశాఖ శ్రీ శారదాపీఠం జాతీయ స్థాయిలో పీఠాధిపతుల సమ్మేళనం తలపెట్టబోతోందని ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పపూడియా మఠం మహా మండలేశ్వర్ రామకృష్ణ దాస్ మహరాజ్ రామానంద సంప్రదాయం ప్రకారం స్వామీజీని మఠంలోనికి ఆహ్వానించారు. ఆ తర్వాత పూరీ జగన్నాధ్ ఆలయాన్ని- స్వామీజీ సందర్శించారు. ఒడిశా ప్రభుత్వం కోవిడ్ ఆంక్షలను కొనసాగిస్తుండటంతో ఆలయాన్ని మూసివేసారు. దీంతో ఆలయం వెలుపల నుంచి పతితపావన దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక మీడియాతో స్వామి స్వాత్మానందేంద్ర మాట్లాడుతూ భక్తుల

దర్శనార్థం పూరీ ఆలయాన్ని తెరవాలని ఒడిశా ప్రభుత్వాన్ని కోరారు. భక్తులంతా పూరీ జగన్నాధుని ఆలయాన్ని ముక్తి క్షేత్రంగా భావిస్తారని,

కార్తీకమాసం సమీపిస్తున్నందున ఆలయాన్ని తెరిచే విషయంలో తక్షణ నిర్ణయం అవసరమని సూచించారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఆలయాల్లోనికి భక్తులను ఇప్పటికే అనుమతిస్తున్న విషయాన్ని ప్రభుత్వానికి గుర్తుచేశారు. ఆలయ ప్రధానార్చకులు జనార్ధన్ పట్టాజోషి మహాపాత్రో స్వాత్మానందేంద్రకు జగన్నాధుని శేష వస్త్రాన్ని, ప్రసాదాన్ని అందజేసారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com